SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA & MADRAS

303390

# ఆంధ్రపత్రిక

FOUNDER: DESODHARAKA K. NAGESWARA RAO

ఉదయం *** విజయవాడ బుధవారం 14—10—1970 Regd. H. No. 506 THE ANDHRA PATRIKA సంపుటి 57 సంచిక 190 6 పుటలు 12 పైసలు

ఆంధ్రపత్రిక చందా వివరాలు

| | పోస్టు ద్వారా | ఏజంటుద్వారా |
|---|---|---|
| సంవత్సర చందా | 54—00 | 44—00 |
| అర్ధ సంవత్సరం | 27—00 | 22—00 |
| 3 మాసములకు | 14—50 | 11—00 |
| నెల చందా | 4—50 | 3—75 |

మేనేజరు,
ఆంధ్ర పత్రిక.

ఆంధ్ర సచిత్ర వారపత్రిక
ప్రతి శుక్రవారం
కొత్త సీరియల్స్‌తో, వ్యంగ్య చిత్రాంతో
తాజా సినీ వార్తలతో వెలువడుచున్నది
ప్రతి వారం తప్పక చదువుచున్నారా

# వ్యక్తులనెలసరికనిష్ఠ, గరిష్ఠఆదాయాల్లోతేడాలతొలగింపునకుకృషి

## కొత్తకాంగ్రెస్ ఎ. ఐ. సి. సి. కి అధ్యక్షుడుజగ్జీవన్‌రామ్ ఉద్బోధ

### విధానాల అమలులో ప్రభుత్వం మాత్రమే కాక పార్టీ కూడా చొరవ తీసుకోవాలని సూచన

రాజేంద్రనగర్, అక్టోబర్ 13:

వ్యక్తుల కనిష్ఠ గరిష్ఠ నెలసరి ఆదాయాలలో వ్యత్యాసాన్ని తగ్గించేందుకు కృషి జరగాలని కొత్తకాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ జగ్జీవన్‌రామ్ నేడిక్కడ అఖిల భారత కాంగ్రెస్‌సంఘ సమావేశంలో అధ్యక్షోపన్యాసంలో ఉద్బోధించారు.

"ప్రారంభంలో వాస్తవరూపమైన కనీస ఆదాయ వ్యవస్థను రూపొందించాలి. క్రమేణా జాతీయ ఆదాయం పెరుగుదలతోపాటు కనీసాదాయాన్ని కూడా పెంచుతూ దానిని దశదిశలుగా ఎదుగుతూ జరపాలి" అని అయన అన్నారు.

వేతన సంఘం సిఫార్సులను కేంద్ర ప్రభుత్వం ఆమోదించినందుకు శ్రీ జగ్జీవన్‌రామ్ సంతోషాన్ని వ్యక్తం చేస్తూ ప్రభుత్వం ప్రకటించిన తాత్కాలిక వేతనం ఉద్యోగులు ఆశించినంత మేరకు వున్నట్లు లేదనీ, కొత్త జీతాల్ల ఆర్థిక పరిస్థితి దృష్టిలో [illegible] ప్రభుత్వంతో సహకరించవలసి వున్నదనీ అయన అన్నారు.

[illegible] సంపద, రాబడులను క్రమబద్ధం చేసే విధానాన్ని మనం రూపొందించాలి. ఆదాయపు జీతం అనవసర వినియోగాలు అభివృద్ధి పథంలో వున్న దేశానికి, ముఖ్యంగా పేదలకు క్షేమకరమైనవి కావనీ వ్యక్తులు కనిష్ఠ, గరిష్ఠ ఆదాయాల మధ్య ఒక సంబంధాన్ని నిర్దేశించే విషయాన్ని గురించి కాంగ్రెస్ తీవ్రంగా ఆలోచించ వలసివున్నది. 1931 లో కరాచీ కాంగ్రెస్ సభలో ఇదే అమోదించబడింది. వ్యక్తుల నెలసరి కనీస రాబడి గరిష్ఠ ఆదాయాల మధ్య వివేకత వ్యత్యాసం వుండరాదన్నది నా అభిప్రాయం

పార్టీ రూపొందించిన కార్యక్రమాలు అమలుకు చొరవ తీసుకోవాలని శ్రీ జగ్జీవన్‌రాం నేడు ఎ. ఐ. సి. సి. సమావేశంలో ప్రకటించడం ద్వారా పార్టీకి మాతృ సంస్థలకు దక్షత పరతారు. పార్టీ నిర్దేశించిన లక్ష్యాల అమలు బాధ్యత ప్రభుత్వంపైనే వదిలి పెట్టలేదనీ, పార్టీ చొరవ తీసుకోవాలనీ, ప్రజాభిప్రాయాన్ని పెంచి, కార్యక్రమాలు సమర్థంగా నిర్వహించేందుకు వీలుగా ప్రభుత్వానికి మార్గదర్శకంగా వ్యవహరించాలని శ్రీ జగ్జీవన్‌రాం సూచించారు.

ఆర్థిక అసమానత్వాల తగ్గింపు ఉత్పత్తి పెంపు మార్గాలపై సామాజిక ఆదుపు విస్తృతపరచి కులతత్వ శక్తులపై పోరాటం సాగించాలనీ, ప్రభుత్వం ముందుగా తక్షణ లక్ష్యాలను అయన అభివర్ణించారు.

జగ్జీవన్‌రాం హిందీలో ప్రసంగించారు. [illegible] ఆర్థిక రంగాన్ని అయన పటిష్ఠపరచి చేస్తూ, మితవాద శక్తులు [illegible] పెరుగుతున్నవనీ, ప్రజలు [illegible] ప్రయత్నిస్తున్నవనీ, పనులు [illegible] వేదుకుగానూ ప్రగతి శక్తులన్నీ [illegible] కలిసి పనిచేయడం అవసరమనీ [illegible] చేసుకోవాలనీ [illegible] పోషణ జీవనసాధనకు జరిపే [illegible] కావలసిన భూమి, నీటి సౌకర్యం కావాలనీ [illegible] కాంగ్రెస్‌వాదులు తమ ప్రచారంలో, ఈ పోటీలో [illegible] ప్రభావాన్ని, ఇంకా [illegible] సమస్యల ప్రజలు వివరించాలనీ, అయన అన్నారు. సోషలిజం కోసం జరిపే పోరాటం తమ [illegible] క్షేత్రాలు, ఫ్యాక్టరీలలో కార్మికులు, రైతులు, గ్రామీణ కూలీలు [illegible] అన్నారు.

అభివృద్ధి నిరోధక శక్తులు సాగిస్తున్న ప్రజాస్వామ్య రక్షణ [illegible] గురించి శ్రీ జగ్జీవన్‌రామ్ ప్రస్తావించారు. అభివృద్ధి నిరోధకులు [illegible] తత్వం గల పోర్టు పూర్తి [illegible] శక్తులనుంచి విజయవంతమైన ప్రజాస్వామ్యానికి రక్షణ అవసరమన్నారు. ప్రజా స్వామ్య రక్షణకుగాను మనం ఆర్థిక సమానత్వ సాధనకు స్వప్రయోజన శక్తుల దురాలవ బేధించి నిర్మూలించే పథకం వైపు శీఘ్రగతిని పురోగమించవలసి వున్నదని అన్నారు.

స్వప్రయోజన శక్తులతో పోరాటంలో ప్రగతిశీలక శక్తులన్నీ తమ కార్యక్రమాలను సమన్వయం చేసుకోవడం అవసరమని పోషణ లేదా సాధనకు జరిగే ఈ పోరాటం విజయానికి జనసామాన్యాన్ని జాగృతం చేయడం అవసరమని అయన అన్నారు.

సంస్థాకాంగ్రెస్ వైపు శ్రీ జగ్జీవన్‌రామ్ దాడి చేస్తూ మాజీ సంస్థానాధీశుల భరణాల హక్కుల రద్దు బిల్లు పై జరిగిన వోటింగ్‌లో సంస్థా కాంగ్రెస్ స్వప్రయోజన శక్తులకు అండగా నిలిచిన పార్టీగా బయటపడిందని

(మిగతా 4 పేజీలో

## ఎ. ఐ. సి. సి. ప్రారంభం

రాజేంద్రనగర్, అక్టోబరు 13: వందే మాతరం గీతాలాపనతో నేటి ఉదయం 9—40 గంటలకు ఇక్కడ కొత్తకాంగ్రెస్ ఎ. ఐ. సి. సి. సమావేశాలు ప్రారంభమైనవి.

భారత మొదటి రాష్ట్రపతి స్వర్గీయ డాక్టర్ రాజేంద్రప్రసాద్ పేరిట నెలకొల్పబడిన స్మారకియంలో ఈ సభలు ఏర్పాటు అయినవి.

రమ్యంగా అలంకరించిన సభా వేదికపై మహాత్మా గాంధి చిత్రపటాన్ని, దానికి ఇరువైపుల్లా రాజేంద్రప్రసాద్, జవహర్‌లాల్ నెహ్రూల చిత్రపటాలను అలంకరించారు.

పాతుక్య, మవుర్య చక్రవర్తుల కాలం నాటి పాటలి నగరంలో 1962 ఎ. ఐ. సి. సి. మహాసభ తర్వాత కాంగ్రెస్ పార్టీ సభలు జరగడం ఇదే ప్రథమం.

పార్టీ సోషలిస్టు కార్యక్రమం అమలులో సంస్థ నిర్దిష్టమైన పాత్ర నిర్వహించేటట్లు చేయడం ఈ సమావేశం అజెండాలో ప్రధానాంశం.

పార్టీకి కొత్త ఆర్థిక ఆక్కౌంట్ నిర్ణయం దేశంలో ఉద్యోగావకాశాల పెంపుదల విషయం పరిశీలన కార్యక్రమంలోని ఇతర అంశాలు.

కొత్తకాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ జగ్జీవన్‌రామ్‌తోపాటు వేదికనలంకరించిన ప్రముఖులలో ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధి కేంద్రఆర్థికమంత్రి శ్రీ వై. బి. చవాన్, బీహార్ ముఖ్యమంత్రి దరోగ్‌ప్రసాద్‌రాయ్, పార్టీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ శంకర్‌దయాల్ శర్మ రాష్ట్ర కొత్త కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ ఎ. పి. శర్మ, ఆప్తాన సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ రామలక్ష్మణసింగ్ యాదవ్ కలరు.

డాక్టర్ శంకర్‌దయాల్ శర్మ స్వాగతోపన్యాసమిచ్చిన అనంతరం ఎ. ఐ. సి. సి. గత జూన్‌లో ఢిల్లీలో జరిగిన సమావేశం కార్యక్రమాలను ధృవపరచింది. తర్వాత కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ జగ్జీవన్‌రామ్ అధ్యక్షోపన్యాసం చేశారు.



రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి, శ్రీమతి సరస్వతీబాయి గిరి మొదలయినవారు ఈ నెల 10 వ తేదీన విజయదశమినాడు న్యూఢిల్లీలో రామలీలోత్సవం చూశారు.

## దళ మెజారిటీ యు. పి. గవర్నర్ సంతృప్తి

లక్నో, అక్టోబరు 13: సంస్థా కాంగ్రెస్, భారతీయ క్రాంతిదల్, జన సంఘం, స్వతంత్ర పార్టీలతో కూడిన సంయుక్త విధాయక్‌దల్‌కు మెజారిటీవున్నదని, ఉత్తరప్రదేశ్ గవర్నర్ డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డికి విశ్వాసం కుదిరిందని సంస్థా కాంగ్రెస్ నాయకులు నేడు చెప్పారు.

విధాయక్‌దల్‌కు చెందిన 12మంది నాయకులతో కలసి గవర్నర్‌ను కలుసుకున్నతర్వాత, సంస్థాకాంగ్రెస్ ప్రధాన సమేతక్ శ్రీ కృష్ణచందరాయ్ యిక్కడ పత్రికా విలేకరులతో మాట్లాడుతూ, రాష్ట్రపతి పాలన అనుకున్న దానికన్న ముందుగానే ముగుస్తుందని డాక్టర్ రెడ్డి హామీ యిచ్చారని తెలియ జేశారు.

తాము త్వరలో రాష్ట్రపతికి వినతిక పంపుతామని గవర్నర్ తమకు తెలిపారని అయన అన్నారు.

ప్రతిపార్టీ బలం గవర్నర్‌కిప్పుడు తెలుసునని అందువల్ల విధాయక్‌దల్‌కు మెజారిటీ కలదన్న నమ్మకం అయనకు కుదిరినట్లు అయనతో సంభాషణలవల్ల తమకు స్పష్టమైందని, శ్రీరాయ్ తెలిపారు.

## కాంగ్రెస్ కార్యక్రమాల అమలుపై పేదవర్గాలతో ఐక్యసంఘటన

### ఎ. ఐ. సి. సి. లో రాజకీయ, ఆర్థిక తీర్మానం ప్రతిపాదిస్తూ చవాన్ విజ్ఞప్తి

రాజేంద్రనగర్, అక్టోబరు 13:

కొత్త కాంగ్రెసు కార్యక్రమాల అమలుకు సమాజంలోని బలహీనవర్గాలతో ఐక్యసంఘటనను ఏర్పాటు చేయాలని శ్రీ వై. బి. చవాన్ నేడిక్కడ ఎ. ఐ. సి. సి. సమావేశంలో రాజకీయ ఆర్థిక విధాన తీర్మానాన్ని ప్రతిపాదిస్తూ కాంగ్రెసు కార్యకర్తలకు విజ్ఞప్తి చేశారు.

కొత్తకాంగ్రెసు రాజకీయ,ఆర్థికతీర్మానాన్ని ఇక్కడి ఎ.ఐ.సి. సి. సమావేశంలో కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ వై. బి. చవాన్ ప్రతిపాదించారు.

ఈ సందర్భంలో శ్రీ చవాన్ మాట్లాడుతూ, రాజకీయ, ఆర్థిక రంగాలకు సంబంధించిన ఉద్యమం పరస్పరం విరుద్ధంగా ఉండరాదనీ, అవి పేర్వేరుగానూ ఓటెండూ బలహీనమైనవనీ చెప్పారు.

పేదప్రజలు, నిరుద్యోగులు, ఆదివాసులు, మైనారిటీలోని ఇతర బలహీన వర్గాలవు చెందిన ప్రజలు తమ ఆర్థిక పరిస్థితులు మెరుగు పడాలని కోరుతున్నారని అయన అన్నారు.

శ్రీ చవాన్ ఇంకా ఇలా వివరించారు:

"మార్పును కాంక్షించే వారికి, యథాతథవాదులకు అనగా పేదవారి ప్రతినిధులకు, సంపన్నుల ప్రతినిధులకు మధ్య ఈ నాడు తీవ్ర పోరాటం కొనసాగుతోంది. కొత్త కాంగ్రెసు ఎల్లప్పుడు పేదవారి పక్షానే ఉంటుంది.

దేశంలో స్థానం లేకుండా పోయిన మాజీ రాజులతోను, స్వప్రయోజన వర్గులతోను కూడి పట్టిదే సంస్థా కాంగ్రెసు, జనసంఘం,స్వతంత్ర పార్టీల ఐక్య సంఘటన.

స్వార్థపరుల నుంచి తమ వాటాను సాధించుకొనడంలో పేద ప్రజలను సమీకరించడం అనుకున్నంత సులభమైన పనికాదని, ఈ విషయంలో కాంగ్రెసు కార్యకర్తలు మెలకువతో వ్యవహరించాలని కోరుతున్నాను.

కొత్త [illegible] పరచేరుకు రైతులు, చిన్నరైతులు, ఫ్యాక్టరీ కార్మికులు, చిన్న వర్తకులతో కలసి ఐక్య సంఘటనను ఏర్పాటు చేయాలి.

కేరళలో ఎన్నికల ఫలితాలు చూచి పార్టీ కార్యకర్తలు ఉదాసీనంగా ఉండరాదు.

మన పార్టీకి ప్రజా పునాది ఏర్పడేందుకు [illegible] ఉద్యోగులను, చిన్నరైతులను, కార్మికులను [illegible] వారి విశ్వాసాన్ని పొందడానికి కృషి [illegible]

కాంగ్రెసు పార్టీ మూడు పెద్ద సమస్యలను ఎదుర్కొనవలసి ఉన్నది.

(1) దారిద్ర్యం, (2) వేతన విధానం, ఆదాయంలో వ్యత్యాసం, (3) నిరుద్యోగం.

సామ్యవాద భారతాన్ని నిర్మించేందుకు కైతులు, కార్మికులు, యువకులతో కూడిన సైన్యాన్ని నిర్మించి ముందుకు సాగినప్పుడే దేశంలో అభివృద్ధి నిరోధకులను వోడించి నాశనం చేయడం సాధ్యపడుతుంది.

కొత్త కాంగ్రెసు ముఖ్యమంత్రులు భూగరిష్ట పరిమితి విధింపు పనికి వ్యతిరేకిస్తున్నారన్నదం నిజంకాదు. ఈ విషయంలో ప్రజలకిచ్చిన వాగ్దానం నుంచి మనుకక్కు వల్లేదులేదు. వివిధ రాష్ట్రాలలో పరిస్థితుల వ్యత్యాసాన్నిమాత్రం మనం గుర్తించాలి.

అంగుడేళ్లలో దేశం నుంచి నిరుద్యోగాన్ని పారద్రోలే కార్యక్రమాన్ని కాంగ్రెసు ప్రభుత్వాలు అమలు పరచాలి.

ధరల పెరుగుదల మరొక సమస్య. దేశ ఆర్థిక వ్యవస్థ [illegible] యంలో చిక్కుకుని వుంది. సమర్థవంతమైన సంపద, ఆదాయం విధానాన్ని చేపట్టడం ద్వారా ఈ విషవలయాన్ని [illegible]

(మిగతా 3 వ పేజీలో)

## గడియారం తెచ్చిన చిక్కు

### ఎ. ఐ. సి. సి. వేదికపై

రాజేంద్రనగర్, అక్టోబరు 13: ఇక్కడి ఎ. ఐ. సి.సి. వేదికపై కూర్చున్న కాంగ్రెస్ అగ్రనాయకులు నేటి ఉదయం కొద్దిసేపు చికాకు చెందారు.

శ్రీ జగజ్జీవనరాం అధ్యక్షోపన్యాసంచేస్తున్న సమయంలో అధ్యక్షునిబల్లపై ఉన్న గడియారం అలారం కొట్టడం ప్రారంభించింది. శ్రీ జగజ్జీవనరాం అప్పటికి ఉపన్యాసం ప్రారంభించి 40 నిమిషాలుఅయింది.

అంత యీ బల్ల ప్రక్కనే కూర్చున్న ప్రధాన కార్యదర్శి డాక్టర్ శంకర్‌దయాల్ శర్మ గడియారాన్ని తీసి అలారం ఆపుచేశారు.

## 459 మంది సభ్యుల హాజరు

రాజేంద్రనగర్, అక్టోబరు 13: నేటి సాయంత్రం జరుగుతున్న ఎ. ఐ. సి. సి. సమావేశానికి 459 మంది సభ్యులు హాజరయినారు. వారిలో 394 మంది సభ్యులు. 64 మంది నామినేటెడ్ సభ్యులు.

ఉదయం జరిగిన సమావేశానికు 301 సభ్యులు హాజరయినారు.

## సిద్ధార్థ శంకర్‌రే చలో కి

రాజేంద్రనగర్, అక్టోబరు 13: కాంగ్రెస్ వారి దళ సూత్ర కార్యక్రమం ఏక సూత్ర కార్యక్రమంగా దిగజారిందనీ, ఇందిరాగాంధిని గద్దెదించడమే ఆ సూత్రమనీ కాంగ్రెస్ కార్యవర్గం సభ్యుడు శ్రీ సిద్ధార్థ శంకర్‌రే అన్నారు.

## తెలంగాణా రాజకీయాలలో చెన్నారెడ్డి మోసపు వైఖరి

### శ్రీ కొండా లక్ష్మణ్ నిశితవిమర్శ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, అక్టోబరు 13: మాజీ మంత్రి డాక్టర్ కొండా లక్ష్మణ్ బాపూజీ సంతోషమాజీ మంత్రి డాక్టర్ మర్రి చెన్నారెడ్డి నియంతృత్వ వైఖరిని ఎండగడుతూ నేడు ప్రకటనచేశారు.

తమ ప్రకటనలో శ్రీ బాపూజీ ఈవిధంగా పేర్కొన్నారు:

"కొన్ని నెలల నుంచి రాజకీయ పరిస్థితులను గమనిస్తూ, గత మూడు వారాల నుంచి [illegible] ఉద్యమకారులను ఏమాత్రం కార్యక్రమాలకు [illegible] అయినవుంటే, నేను రాజకీయ విషయాలపై కొంతకాలంపాటు ఎటువంటి వ్యాఖ్యానం చేయదలచుకోవక మౌనం పాటించదలచాను. అయితే, మెదక్ జిల్లా నాయకులు ప్రజాప్రతినిధులు రాజీనామా చేసిన విషయమై డాక్టర్ ఎం. చెన్నారెడ్డి చేసిన పత్రికా ప్రకటనతో నా మౌనం విరమించవలసి వచ్చింది.

డాక్టర్ రెడ్డి తమ నాయకులపట్ల ఎందుకు అసంతృప్తి ప్రదర్శించిందో అర్థం కావడం లేదు. మామూలు దోరణిలో మెదక్‌జిల్లా పార్టీలు నాయకులపై విమర్శనాస్త్రాలు సంధించారు.

మెదక్‌జిల్లా పరిషత్ ఎన్నికలలో, తమ ప్రజా పార్టీ అభ్యర్థులనుకాక, ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డికి చెందిన కొత్త కాంగ్రెసు అభ్యర్థులను ఎందుకు బలపరచవలసి వచ్చిందో వివరించి ఉండవలసింది. ఈ విషయంలోను యితర ఆరోపణల విషయంలోను అయిన [illegible] వివరణ కోరుతూ మాజీ న్యాయమూర్తి [illegible] గారికి [illegible] ఆయన [illegible] ఉంటే బి. [illegible] నియోజకవర్గం [illegible] రాష్ట్ర వాదుల తరపున [illegible] కొన్ని వారాలు

(మిగతా 6 వ పేజీలో)

## సంపదను లుకొన్ని త్యాగాలు పెరుగాలి

### అప్పుడే దారిద్ర్యం తొలగింపు సాధ్యమని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి ఉద్ఘాటన

పాట్నా, అక్టోబరు 13:

సమాజంలో మంచి స్థితిలో వున్నవారు "కొన్ని త్యాగాలు చేయడానికి [illegible] సాధ్యమవుతుందని, ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి నేడు పేర్కొన్నారు.

కొత్త ఎ. ఐ. సి. సి. సమావేశం సందర్భంగా ఇక్కడ ఏర్పాటైన మహిళా సదస్సులో పాల్గొంటూ, ప్రజలలో త్యాగ భావనకు పెరుగుదలతో మహిళలు తీసుకునే పాత్ర నిర్వహించవచ్చునని శ్రీమతి గాంధి అన్నారు.

ప్రతి కుటుంబం కొద్దిపాటిదేశమంటిదనీ, మహిళలు తమ తమ కుటుంబ సభ్యులను ప్రభావితం చేయగలిగితే, భవిష్యత్తులో దేశంలోనంతటా వాతావరణం మారిపోగలదనీ, అన్నారు.

సమాజంలోని వివిధ వర్గాలలో వ్యత్యాసాలు అధికంగా కొనసాగడానికి వీలులేదని, అసమానత్వాలు కొనసాగితే, అది అవరాని దుర్భర్యాన్నికి దారితీస్తుందని, ఆమె హెచ్చరించారు.

ఇతోధిక సమానత్వంతో కూడిన సాంఘిక వ్యవస్థ నెలకొల్పడానికి కొన్ని మనుతకమైన మార్పులకు మనం సిద్ధపడాలనీ, మన సంప్రదాయాలకు కట్టుబడుతూనే, పరిస్థితులనుబట్టి అవసరమైన మార్పులను స్వీకరించాలనీ శ్రీమతి గాంధి ఉద్బోధించారు.

## ప్రధాని ప్రసంగం పట్ల ప్రజల ఆసక్తి

ఉదయం సగంఖాళీగా ఉన్న ఎ. ఐ. సి. సి. సమావేశాల పందిరిలో నేటి సాయంత్రం జనం క్రిక్కిరిసిపోయారు. ప్రధాని శ్రీమతి గాంధి వచ్చే సమయానికి జయటు, స్టేడియం గ్యాలరీలలోకు జనం చేరారు.

రాజకీయ ఆర్థిక తీర్మానంపై జరిగిన చర్చలో ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి ప్రసంగించుచుండుటారబ్ద వార్త పాట్నా నగరం అంతటా వ్యాపించింది. అంతట ప్రజలు చేరారు.

## బ్యాంకుల సిబ్బంది వేతనాలు పెంపు

### ఒప్పందంపై బొంబాయిలో సంతకాలు

బొంబాయి, అక్టోబరు 13: దేశంమొత్తం మీద కమర్షియల్ బ్యాంకులలో పనిచేసే లక్షన్నరమందికి పైగా వున్న గుమాస్తాలు, తదితర సిబ్బంది వేతనాలు 1970 జనవరి ఒకటి నుంచి 15 నుంచి 20 శాతం వరకు పెరగనున్నవి.

ఇందుకు సంబంధించిన త్రైపాక్షిక ఒప్పందం ఒకటి ఇండియన్ బ్యాంక్సు అసోసియేషన్‌కు ఆల్ ఇండియా బ్యాంకు అసోసియేషన్‌కు మధ్య కుదిరింది. రేడియో సంకేతాలు జరిగిన ఈ ఒప్పందం నాలుగేళ్ళు అమలులో వుంటుంది.

ఎంప్లాయిస్ అసోసియేషన్ కార్యదర్శి శ్రీ ప్రభాకర్ నేడీవిషయాన్ని ఇక్కడ ప్రకటిస్తూ బ్యాంకు సిబ్బంది మహత్తరంగా ప్రదర్శించిన మైత్రి, చేసిన అందోళన ఫలితంగా సంతృప్తికరమైనట్టి ఈ వేతనాల మార్పు సంభవమైనదన్నారు. బ్యాంకుల పరిశ్రమ అభివృద్ధికి సిబ్బంది సహకారం పూర్తిగా లభించగలదని చెప్పారు.

జాతీయంచేయబడిన 14 బ్యాంకులు, విదేశ బ్యాంకు ప్రయోనేటు రంగంలోని రెండు డజను చిన్న బ్యాంకులలో పనిచేసే క్లరికల్, గార్డు సిబ్బందికి ఒప్పందం వర్తించదని కూడా వివరించారు.

EDUCATIONAL

Account Test (Andhra Pradesh) For Special & Departmental Tests - Summaries of Previous Years' Questions / Answers. Available - Prospectus Free. Apply : Account Test Institute. Egmore, Madras-8.

హోమియోపతి

తెలుగు, ఇంగ్లీషు, అరబిక్, ఉర్దూ భాషలలో హోమియోపతి యందు సమర్థవంతమైన పోస్టల్ ట్యూషన్ చక్కగా వివరముగా ఇవ్వబడును. ఇండియాలో ఉత్తమమైనది. ప్రిస్క్రిప్షన్లకు వ్రాయండి.
ది ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హోమియోపతీస్,
6, స్ట్రింగర్‌స్ట్రీట్, మద్రాసు—1.

ఆంధ్ర పచిత్ర వారపత్రిక చదవండి!

హోమియోపతి

హోమియోపతి తెలుగు / ఇంగ్లీషు భాషలలో పోస్టలు శిక్షణద్వారా నేర్పబడును. ఆంధ్ర హోమియో బోర్డు వారి పరీక్షలకు తర్ఫీదు యివ్వబడును. వివరములకు:
శ్రీ నారసింహ హోమియో డిస్పెన్సరీ,
ఉల్లిపాలెం, గుంటూరు జిల్లా (ఎ. పి.)

# రాష్ట్రంలో యాత్రా కేంద్రాలు

## విశాఖపట్నం జిల్లా అభివృద్ధికి అవకాశాలు

విజయనగరం, అక్టోబరు 13: ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్నం, నాగార్జునసాగర్, హైదరాబాద్‌లు అంతర్జాతీయ యాత్రా కేంద్రాలుగా రూపొందనున్నాయి.

అంతర్జాతీయ యాత్రా కేంద్రములుగా రూపొందగల అవకాశాలు ఉన్నాయి. చక్కటి సముద్రతీరం, శిల్పసంపద గల ఆలయాలు రమణీయ దృశ్యాలతో నిండిన గిరిజన ప్రాంతాలు ఆ జిల్లాలో అక్కడక్కడున్నాయి. దానికి విశాఖపట్నంకు ఎక్కువ అవకాశాలు ఉన్నాయి.

## ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

### అమరావతి

కాపీ ప్రాజెక్ట్ డివిజన్, అనకాపల్లి, విశాఖ జిల్లా

### ఫర్నిచర్ జర్జ సప్లయికి టెండర్లు

ఈ క్రింద వివరించిన ఫర్నిచర్ జర్జ సప్లయికి సీల్డ్ టెండర్లు కోరబడుచున్నవి.

సుమారు పరిమాణం:

| | |
|---|---|
| అమోనియా ఫ్లోట్ | 75 టన్నులు |
| యూరియా | 35 టన్నులు |

స్పెసిఫికేషను:

[ఐ. ఎస్. ఐ. స్పెసిఫికేషను ప్రకారం]

ఇతర వివరములకు, సప్లయి షెడ్యూలు మరియు నిబంధనలకు యీ క్రింది సంతకం వారునిలో సంప్రదించ గోరబడ్డవారు.

టెండర్లు, యీ ఆఫీసుకు తేది 1 నవంబరు 1970 సా॥ 5 గంటలలోగా చేరునట్లు పంపవలెను

డిస్ట్రిక్ట్ ఫారెస్ట్ ఆఫీసర్,
కాపీ ప్రాజెక్ట్ డివిజన్, అనకాపల్లి.

ఇజ్జలపా—కిరండర్‌ఘాట్ రైల్వేను ప్రారంభించవలసిందిగా రైలే అధికారులను రాష్ట్ర ప్రభుత్వం కోరుతున్నది. బొగ్గుగనులున్నవి రాళ్ల గనులు గల ప్రాంతానికి ప్రయాణం మొగమల అవుతుంది. అనకాపల్లి కూడా యాత్రికుల రాక పోకలతో నిండి కలుగుతుంది.

భారత వైమానిక సంస్థకు చెందిన వారు కొందరు యిటీవల యీ ప్రాంతాలను చూచారు. అక్కడి దృశ్యాలు వారికి అప్పీలాన్ని కలిగించాయి.

యూరపు నుంచి ఆంధ్రప్రదేశ్‌కు అందునా ప్రత్యేకించి విశాఖపట్నంకు అనేక విదేశీయాత్రికులు బట్టలు రావచ్చాయి. వారు నాగార్జునసాగర్ కూడా చూడదగ్గవి.

రాష్ట్ర యాత్రికశాఖమంత్రి శ్రీమతిరోడా మిస్త్రీతో ఎయిర్ ఇండియా సిబ్బంది సంప్రతింపులు జరిపారు.

మంత్రి వెంట వారు సింహాచలం, దార్వినీ, నోవ మొదలయినవి సందర్శించారు కూడా. (ఎ.పి)

# త్వరలో పట్టణ ఆస్తులపై గరిష్ఠ పరిమితికి శాసనం

## రాష్ట్ర ప్రభుత్వాలకు పిలుపు ఇవ్వాలని ఎ. ఐ. సి. సి.కి

## కొత్త కాంగ్రెసు కార్యవర్గం సిఫార్సు

పాట్నా, అక్టోబరు 13: పట్టణ ఆస్తులపై గరిష్ఠ పరిమితిని నిర్ధిస్తూ వెలయించింది త్వరలో శాసనాన్ని తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాలకు ఒక విజ్ఞప్తి చేయవలసిందిగా ఎ.ఐ.సి.సి.కి సిఫారసు చేయడానికి కొత్త కాంగ్రెసు కార్యవర్గం నిన్న రాత్రి నిర్ణయించింది

ఎ.ఐ.సి.సి. సమావేశాల కోసం వ్యూఢిల్లీలో రూపొందించిన ఆర్థిక, రాజకీయ తీర్మానానికి కార్యవర్గం నిన్న చేసిన రెండు సవరణలలో పై అంశం ఒకటి.

భూగరిష్ఠ పరిమితి చట్టాలను అమలు విధంగా సవరించి, అమలు జరుపుతూ కొన్ని రాష్ట్రప్రభుత్వాలు తీసుకున్న చర్యను ప్రశంసిస్తూ అధికార తీర్మానానికి మరో సవరణను కార్యవర్గం ఆమోదించింది.

కేంద్రప్రభుత్వం పంపిన పట్టణ ఆస్తుల గరిష్ఠ పరిమితుల సమానా బిల్లు ప్రకారం రాష్ట్రప్రభుత్వాలు నడచుకోవాలని మొదటి సవరణలో కార్యవర్గం కోరింది.

పట్టణ ఆస్తులపై గరిష్ఠ పరిమితులను, గ్రామీణ ప్రాంతాలలో భూములపై గరిష్ఠ పరిమితులను అనుబంధం చేయవలసి వస్తుందని వచ్చినదని కార్యవర్గం అభిప్రాయపడింది.

ఉత్తరప్రదేశ్‌లోని ఇటీవలి పరిణామాలలో వ్యక్తమయిన విధంగా మితవాద శక్తుల ఐక్యతకు ప్రతికూల చర్యగా వామపక్ష శక్తులు సంఘటితం కావాలని కార్యవర్గం స్థూలంగా అభిప్రాయపడింది.

అయితే ఈ దశలో ఒక తీర్మానాన్ని ఆమోదించడం ద్వారా సంఘటితత్వం కృషి గమనాన్ని బలవంతంగా నిర్దేశించరాదని సభ్యులు భావించారు.

దీనితో యంగ్‌టర్క్స్ నాయకుడు శ్రీ చంద్రజిత్ యాదవ్ రాజకీయ తీర్మానం సవరణ కోసం పట్టుబట్టలేదు.

కేరళ మధ్యంతర ఎన్నికల సమయంలో ఐక్యత కోసం కొత్త కాంగ్రెసు యిచ్చిన పిలుపుకు రాష్ట్రంలోని వామపక్షాలు మంచి సుముఖత్వాన్ని వ్యక్తం చేసినందుకు రాజకీయ తీర్మానంలో హర్షం ప్రకటించారు. కొన్ని వామపక్షాలు (ముఖ్యంగా ఎస్. ఎస్.పి.) జరిపిన కాంగ్రెసు వ్యతిరేక చర్యలను తీర్మానంలో నిరసించారు.

ఇక్కడి రాజేంద్రనగర్ స్టేడియంలో నేడు ఉదయం సమావేశమయ్యే ఎ.ఐ.సి.సి.కి పై తీర్మానాలను వివేదిస్తారు.

### భూగరిష్ఠ పరిమితికి పట్టణ ఆస్తుల పరిమితికి ముడి

భూగరిష్ఠ పరిమితిపై చర్యను పట్టణ ఆస్తులపై పరిమితి శాసనానికి ముడిపెట్టాలన్న నిర్ణయాన్ని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి పట్టుదలమీద కార్యవర్గం తీసుకున్నది. భూగరిష్ఠ పరిమితుల చట్టాన్ని సవరించి అమలు జరిపి, సాగుకోసం, ఇండ్ల కోసం భూమి లేని నిరుపేదలకు మిగులు భూములను, ప్రభుత్వ భూములను పంచిపెట్టిన రాష్ట్రప్రభుత్వాలను ప్రశంసించాలనికూడా శ్రీ బ్రహ్మానందరెడ్డి, రాజస్థాన్ ముఖ్యమంత్రి శ్రీ ఎం.ఎల్. సుఖాడియాల కోరగా కార్యవర్గం బట్టుకొన్నది.

రాజకీయ, ఆర్థికతీర్మానానికి పెక్కుమార్పులకు సవరణలు వచ్చాయి. మితవాద అభివృద్ధి నిరోధక శక్తులకు వ్యతిరేకంగా ప్రజలను సమీకరించాలన్న పిలుపు ఇప్పుడు భూ కామందులకు కాక, రైతులకు ఉద్దేశించబడుతుంది. ఏ విధమయినటువంటి జీవనాధారం లేని కుటుంబాలకు ప్రతి కుటుంబంలో ఒక సంపాదనవారుడు అన్న పథకం క్రింద ప్రాధాన్యాన్ని ఇస్తారు. గరిష్ఠ పరిమితి చట్టం నుంచి మినహాయింపులు కనిపించకుండా ఉంటాయి.

వామపక్షాల సంఘటితత్వం అనుకూలతకు, వ్యతిరేకతలకు మధ్య తలయెత్తగలదను కొన్న సంఘర్షణ సంభవించలేదు. శ్రీ సి. సుబ్రహ్మణ్యం, శ్రీ చంద్రశేఖర్‌లు నిన్నటి కార్యవర్గ సమావేశానికి హాజరు కాలేదు. ఇక మిగిలిన ఒకే ఒక యువ ప్రతినిధి శ్రీ చంద్రజిత్ యాదవ్‌ను రాజకీయ తీర్మానానికి సవరణ కోసం పట్టుపట్టవలదని ఒప్పించడంలో కార్యవర్గం సఫలీకృతమయినది.

వామపక్షాలు సంఘటితం కావలసిందిగా పిలుపు ఇవ్వాలనే అంశాన్ని తీర్మానంలో చేర్చాలని శ్రీ యాదవ్ అంతకుముందు కోరారు. దీనివల్ల ప్రయోజనమేమీ ఉండదని ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధి అన్నారు. తీర్మానాల ద్వారా ఈ సంఘటితత్వాన్ని త్వరత్వరగా సాధించాలనుకోవడం అజ్ఞానమగలదని సభ్యులు అభిప్రాయపడ్డారు. అయితే మితవాద కమ్యూనిస్టుపార్టీ అధ్యక్షుడు శ్రీ డాంగే చేసిన ప్రకటన కూడా శ్రీ యాదవ్ వైపుకు తగ్గడానికి కారణంగా కనిపిస్తున్నది.

మొత్తం 20 మంది సభ్యులలో 13 మంది నిన్నటి కార్యవర్గ సమావేశాలకు హాజరయ్యారు. శ్రీయుతులు ఫక్రుద్దీన్ అలీ అహ్మద్, సి. సుబ్రహ్మణ్యం, డి.పి. మిశ్రా, వి.పి. నాయక్, త్రిపాఠీ, చంద్రశేఖర్ బాగుణలు హాజరుకాలేదు.

# యు. పి. లో ప్రభుత్వం ఏర్పాటు

## కొత్త కాంగ్రెస్, దళ నాయకుల ప్రకటన

లక్నో, అక్టోబరు 13: ఉత్తరప్రదేశ్‌లో ప్రభుత్వం ఏర్పాటు చేయటానికి తమకే మెజారిటీ కలదని అటు సంయుక్త విధాయక్ దళ్ నాయకులు, యిటు కొత్తకాంగ్రెసు నాయకులు కూడ నిన్న ప్రకటనలు చేశారు.

కొత్తకాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ బహుగుణ నిన్న యిచ్చిన ప్రసంగిస్తూ తమ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయగలదనే విశ్వాసాన్ని వ్యక్తం చేయగా, సంయుక్త విధాయక్ దళ్‌కు నాయకుడుగా ఎన్నికైన శ్రీ టి. ఎన్. సింగ్ విలేకరులతో మాట్లాడుతూ దళ్‌కే మెజారిటీ ఉన్నందున రాష్ట్ర గవర్నర్ తమను ఆహ్వానించక తప్పదని అన్నారు.

## టి.ఎన్. సింగ్‌కు వెంటనే ఆహ్వానం

### యు.పి.గవర్నర్ కుపి.ఎన్.పి ప్రధాన కార్యదర్శి సూచన

బెంగుళూరు, అక్టోబరు 13: కొత్త ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయవలసిందిగా సంయుక్త విధాయక్‌దళ్ నాయకుడు శ్రీ టి. ఎన్. సింగ్‌ను ఆహ్వానించడంలో ఉత్తరప్రదేశ్ గవర్నర్ ఏ మాత్రం జాప్యం చేయరాదని పి. ఎన్. పి. ప్రధాన కార్యదర్శి శ్రీ పేస్‌బాసిన్ నిన్నటక్కడ తెప్పారు.

శ్రీ బాసిన్ పత్రికా గోష్ఠిలో మాట్లాడుతూ ప్రజాప్రభుత్వం స్థాపన విషయంలో గవర్నర్ రాష్ట్రపతినిసంప్రదించవలసినఅవసరం లేదని ఎందుచేతనంటే యు. పి.లో రాష్ట్రపతి పాలనకు సిఫారసు చేసేముందు గవర్నర్ రాష్ట్రపతిని సంప్రతించ లేదని అన్నారు.

# పుంఖ్యమంత్రుల సమావేశం

## పట్టణ ఆస్తుల పరిమితిపై చర్చకు త్వరలో ఏర్పాటుకు నిర్ణయం

పాట్నా, అక్టోబరు 13: త్వరితగతిలో పట్టణ ఆస్తులపై పరిమితి విధించటం గురించి చర్చించటానికై త్వరలో వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశం ఏర్పాటు చేయబడగలదని నిన్న విశ్వసనీయంగా తెలిసింది.

ఇటువంటి పరిమితి విధించటానికై శాసన సభలలో శాసనాలను ప్రతిపాదించే విషయం యీ సమావేశంలో ప్రత్యేకంగా పరిశీలిస్తారు.

నిన్న జరిగిన కొత్తకాంగ్రెసు కార్యవర్గం సమావేశంలో పట్టణ ఆస్తులపై పరిమితి విధింపు గురించి శ్రీ బ్రహ్మానందరెడ్డి గట్టిగా పట్టుబట్టారట.

1971 చివరిలోగా భూమి పరిమితి విధింపును అమలు చేయాలని గడువు నిర్ణయిస్తే, యీ గడువులోగానే పట్టణ ఆస్తులపైకూడ పరిమితి విధింపునకు చర్యలు తీసుకొనాలని శ్రీ బ్రహ్మానందరెడ్డి కోరారు.

ఈ అభిప్రాయాన్ని శ్రీయుతులు చవాన్, శ్రీ కె. డి. మాలవీయ, శ్రీ చంద్రజిత్ యాదవ్, శ్రీ జగజ్జీవనరామ్, శ్రీ మోహనలాల్ సుఖాడియాలు బలపరిచారు.

సమావేశంలో దీనిని ఎవరూ వ్యతిరేకించ లేదని తెలుస్తున్నది.

— — —:o: — — —

## ప్రభుత్వం ఏర్పాటుకు విధాయక దళ్‌ను పిలువక తప్పదు

### టి. ఎన్. సింగ్ ప్రకటన

లక్నో, అక్టోబరు 14: ఉత్తరప్రదేశ్ సంయుక్తవిధాయక్‌దళ్‌కు 425మంది సభ్యులు గలశాసనసభలోస్పష్టమైన మెజారిటీవున్నందున మంత్రివర్గాన్ని ఏర్పాటుచేయవలసిందిగారాష్ట్ర గవర్నర్ తమను పిలువక గత్యంతరం లేదని దళ్ నాయకుడు శ్రీ టి. ఎన్. సింగ్ నిన్న యిచ్చిన ప్రకటనలో పేర్కొన్నారు.

రాష్ట్ర గవర్నర్ ఢిల్లీనుండి రాగానే ఆయనను కలుసుకుంటారా అని పి. టి. ఐ. విలేఖరి అడుగగా, తమను ఆహ్వానించకపోతే గవర్నర్‌ను కలుసుకోనాలని ప్రస్తుతం భావించటం లేదని శ్రీ సింగ్ అన్నారు.

### సి. బి. గుప్తా విశ్వాసం

లక్నో, అక్టోబరు 13: ఉత్తరప్రదేశ్‌లో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయవలసిందిగా సంయుక్త విధాయక్‌దళ్ నాయకుడయిన శ్రీ టి. ఎన్. సింగ్‌ను గవర్నర్ ఆహ్వానించగలరనితాను విశ్వసిస్తున్నానని సంస్థా కాంగ్రెసు నాయకుడు శ్రీ సి. బి. గుప్తా నిన్న ఇక్కడ చెప్పారు.

ఉత్తరప్రదేశ్ శాసన సభలో సంయుక్తవిధాయక్ దళ్‌కు స్పష్టమైన మెజారిటీవున్న సంగతి నుగ్రహించగలని ఆయన అన్నారు.

## రాష్ట్రపతిపై అభిశంసన చర్య

### డి. ఎం. కె. ఒలపర్చదని కరుణానిధి స్పష్టీకరణ

న్యూఢిల్లీ, అక్టోబరు 13: రాష్ట్రపతిని అభిశంసించాలన్న సంయుక్త సోషలిస్టు పార్టీ ప్రయత్నాన్ని డి. ఎం. కె. పార్టీ బలపర్చబోదని తమిళనాడు ముఖ్యమంత్రి శ్రీ కరుణానిధి నిన్న యిచ్చిన ప్రకటనలో స్పష్టం చేశారు.

విలేకరులు సమావేశంలో ఆయన ప్రసంగిస్తూ నిన్న ప్రధాని శ్రీమతి గాంధితో అరగంటసేపు జరిపిన చర్చలలో తాము రాజకీయ అంశాలు చర్చించలేదని కూడ శ్రీ కరుణానిధి తెలిపారు.

## సమితి వజ్రోత్సవాలు

### బుధవారంనుంచి ప్రారంభం

సమితి కార్యాలయం, అక్టోబరు 13: సమితి వజ్రోత్సవాలు బుధవారంనాడు ఇక్కడ ప్రారంభం అవుతున్నాయి. ఈ ఉత్సవాలలో పాల్గొనేందుకు వివిధ దేశాల దౌత్య ప్రతినిధి వర్గాలు, రాజకీయ నాయకులు వచ్చారు.

ఈ సందర్భంగా నాలుగు అగ్రరాజ్యాల అధినేతల సమావేశాన్ని ఏర్పాటు చేయాలని సమితి కార్యదర్శి ఊథాంట్ ప్రయత్నించారు. కాని యీ సమావేశం జరిగే అవకాశాలు మొట్టమంచి కనిపించలేదు. కాని పదివారాల క్రితం యీ సమావేశం జరిగేటట్లు కనిపించింది. కాని ఆగ్నేయాసియా యుద్ధం, పశ్చిమాసియాలో ప్రతిష్టంభన, ప్రచ్ఛన్న యుద్ధ ధోరణుల పున ప్రజ్వలన, మాస్కో, వాషింగ్టన్‌ల ఒకరిపై మరొకరు చేసికొనే విమర్శలు వీటివల్ల యీ అధినాయకుల సమావేశానికి అవకాశాలు లేకుండా చేశాయి.

[illegible] సంతు [illegible] వరకు 38 దేశాల అధిపతులు ప్రకటించారు. భారత ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి కూడా రావాలని భావిస్తున్నారు. కాని ఆమె యీ విషయమై ప్రకటన ఏమీ చేయలేదు. వక్రోతులకు హాజరయి వివిధ దేశాల అధిపతుల సంఖ్య —52 పెరగవచ్చు.

అమెరికా అధ్యక్షుడు యీ నెల 23వ సమితి సమావేశంలో ప్రసంగిస్తారు. బ్రిటిష్ ప్రధాని నాలుగు, అయిదు రోజులుంటారు. రష్యా విదేశాంగ మంత్రి ఆండ్రీ గ్రోమికో వస్తున్నారు. ఫ్రాన్సు నుంచి ఎవరు వచ్చేదీ నిశ్చయంకాలేదు.

సమితి సమావేశాలలో యీ నెల 14,23 తేదీల మధ్య ఆయా దేశాల అధిపతుల ప్రసంగాలు ఉంటాయి.

# ఎండోమెంట్సు కమీషనరువారి కారాలయము

## హైదరాబాదు.

Notice No. A2/65/48/69 dated 19-9-1970

1966 ఆంధ్రప్రదేశ్ చారిటబుల్ అండ్ హిందు రెలిజియస్ ఇన్‌స్టిట్యూషన్స్ అండ్ ఎండోమెంట్స్ ఆక్టు 17, సెక్షన్ 74 (1) నిబంధన క్రింద నోటీసు:—

చిత్తూరు జిల్లా, చంద్రగిరి తాలూకా, తిరుపతి గ్రామం, తిరుమల తిరుపతి దేవస్థానముల బోర్డు ఆఫ్ ట్రస్టీస్, ఈ క్రింద షెడ్యూలులో వివరించినట్టి యు.4—90సెంట్ల విస్తీర్ణము గల భూమిని విక్రయించుటకై దరఖాస్తు చేసియున్నారు గాన, యీ విషయంలోఆసక్తి గలిగియున్న వ్యక్తులు తమ ఆక్షేపణలు లేదా సలహాలను వ్రాత పూర్వకముగా ఈ కార్యాలయమునకు 19—11—1970 తేదీలోగా అందునట్లు పంపవలసినదిగా తెలియచేయడమైనది.

పై వ్యవహారము గురించి హైదరాబాదు, నాంపల్లిలో గల కార్యాలయములో తేది 19—11—1970మ.2గంటలకు కమిషనరు వారు విచారణ చేయుదురు. సదరు విచారణకు హాజరు కానియెడల వర్తోక్షములో తీర్మానించెదరు.

షెడ్యూలు

(ఎ) ఉద్దేశించిన వ్యవహారముయొక్క తరహా: బహిరంగవేలములో భూముల విక్రయము

(బి) ఉద్దేశించిన వ్యవహారములోని అస్తులకు సంబంధించిన సరియైన సవివరములు ఆనగా సర్వే నెంబరు, విస్తీర్ణము, మరియు మునిసిపాలిటీ హద్దులలో వుంటే వార్డు నెంబరు, ఇంటి నెంబరు వగైరా:—

తూర్పు గోదావరిజిల్లా, పిఠాపురం తాలూకా, కొమరగిరి గ్రామంలో స. నెం. 605లో గల యు. 4.90 సెంట్ల భూమి.

(సి) లాండు రివిన్యూ ద్వారా సదరు అస్తులపై వదింపు చేసిన రిడెమ్యా. రు.51—45 + రు. 19—04 పైసలు.

(డి) ఉద్దేశించిన వ్యవహారములోని అస్తులకు గల లావాదేవీలు : ఏమీ లేవు.

(ఇ) ఈ వ్యవహారము అమ్మకమునకయితే ఆశించగల సుమారు క్రయధరః యికరము ఒకటికి రు. 6000.

కె. గోపాలన్,
సర్వేయర్ అసిస్టెంట్ II

# విశాఖపట్నం పోర్టు ట్రస్టు

## బొటరీ హార్బర్ ప్రాజెక్టు

### టెండరు నోటీసు నెం. CE (P) / 39—70

Artificial Consolidation test at Ore Stock area పనికిగాను నిర్ణీత పారములలో సీలు చేసిన టెండర్లు సుస్థిరమైన సంస్థలనుండి, ప్రఖ్యాత కంట్రాక్టర్లనుండి కోరబడుచున్నవి. టెండరర్లకు ఉపయోగకరమై సమాచారము ఈ క్రింద యివ్వబడినది.

1. పని పేరు ..... Artificial Consolidation test at Ore Stock area.
2. పని తరహా ..... బ్లాంకెట్ మరియు లోడింగ్ బర్మ్ వగైరాలలో ఇనుక వగైరాలను సరఫరా చేసి ప్రోగులు చేయుట.
3. అంచనా విలువ ..... రు. 6,46,800/—
   గరావతు ..... రు. 16,170/— లను ఫైనాన్షియల్ ఎడ్వైజర్ & చీఫ్ అకౌంట్స్ ఆఫీసర్, (ఆర్. ఇ. సెక్షన్), విశాఖపట్నం పోర్టు ట్రస్టువారికి చెల్లించి కాష్ రశీదును టెండరు డాకుమెంట్లకు జతపరచి సంపవలయును.
5. పని ప్రారంభము కాగల సుమారుతేది : 11—1970.
6. పని పూర్తి చేయవలసిన కాలము : రెండు నెలలు
7. టెండరు డాకుమెంట్లు ఖరీదు ..... సెట్టు ఒకటికి రు. [illegible] లను ఫైనాన్షియల్ ఎడ్వయిజర్ & చీఫ్ అకౌంట్స్ ఆఫీసర్ (ఆర్. ఇ. సెక్షన్), విశాఖపట్నం పోర్టు ట్రస్టువారికి చెల్లించి దరిమిలా పొందిన చెలానాను, టెండరు డాకుమెంట్ల కొరకు పంపే అభ్యర్థనకు జతచేయగా చీఫ్ ఇంజినీర్ (ప్రాజెక్టు) అవుటర్ హార్బర్ ప్రాజెక్టు వారికి పంపవలెను. పోస్టు ద్వారా టెండరు డాకుమెంట్లు పొందదలచినవారు అటనంగా రు. 5—00 లను చెల్లించవలెను.
8. టెండర్లు అమ్మకము .. 27—10—70 తేది వరకు అన్ని పని రోజుల లోనూ చీఫ్ ఇంజినీర్‌వారి ఆఫీసు (ప్రాజెక్టు) అవుటర్ హార్బర్ ప్రాజెక్టు, 25—12—50 గోడెయవారి వీధి, విశాఖపట్నంలందు విక్రయించబడును.
9. టెండర్లు స్వీకరించు ఆఖరు తేది : 8—10—1970. మ 3 గంటల వరకు
10. టెండర్లు తెరువబడు సమయము. చీఫ్ ఇంజినీర్‌వారి ఆఫీసు((ప్రాజెక్టు)లో 28.10.70 తేది మధ్యాహ్నం 3—05 గంటల తర్వాత టెండరు సూటిచే హాజరయిన టెండరర్ల సమక్షములో తెరువబడును.

ఏ టెండరునుకాని లేదా అన్ని టెండర్లను కారణము చెప్పకుండా నిరాకరించు హక్కు రిజర్వు చేసుకోబడినది. మరియు తక్కువ మొత్తములైన టెండరును అంగీకరించవలెనని నియమమునకు చీఫ్ ఇంజినీరువారు బద్ధులుకారు.

టెండరు డాకుమెంట్లు ఖరీదు, పోస్టులు వార్జీలు చెల్లించిన తరువాత, ఎట్టి పరిస్థితులలో వాపసు యివ్వరు.

చీఫ్ ఇంజినీర్ (పి)

యం. శివరామి రెడ్డి,
మూవరింటెండింగ్ యింజినీరు,
నెల్లూరు సర్కిల్—నెల్లూరు.

# ఆకాశవాణి

గురువారం, అక్టోబరు 15

### కడప స్టేషన్ -ఎ

(405.4 మీ)

ఉ. 6.25 వందేమాతరం 6.30 భక్తి రంజని 7.15 సంగీతశిక్షణ 7.30 సంస్కృత పాఠం 7.45 సంకీర్తనం 8.30 విజయ వాడవాణి

మ. 12.05 చిత్రసీమ 12.20 హిందీ పాఠం 12.30 కార్మికుల కార్యక్రమము. 1.00 సి. చెల్లప్ప 1.00 చిత్రసీమ

సా. 5.55 ప్రసార విశేషాలు 6.05 ప్రాంతీయ వార్తలు 6.25 వ్యవసాయదారులకు 6.30 బాలవిహార్ 7.15 తెలుగుబాట 7.30 లలితసంగీతం 7.45 వయోలిన్ 8.30 జానపదగేయాలు 9.30 రమణంజరి 10.00 సి. చెల్లప్ప 10.35 జనగణమన.

### హైదరాబాద్ -బి

కడప 333.3 మీ
విశాఖపట్నం 322.6 మీ
సా. 5.55 నుండి రా. 10.35 వరకు

217.4 మీ

ఉ. 6.30 వందేమాతరం 6.45 మంగళ సంగీత్ 7.00 ఎస్. ఎస్. బాలముకుంద్

మ. 2.00 శాస్త్రీయ సంగీత్ 2.20 శాస్త్రీయ సంగీత్ 2.50 సుగమసంగీత్

రా. 7.00 యువభారతి 8.00 ఎస్. ఎస్. బాలముకుంద్ 8.30 చిత్రపట్ సే 9.00 చిత్రపట్ సే 10.30 జనగణమన.

### విజయవాడ

357.1 మీ

ఉ. 6.00 వందేమాతరం 6.10 భక్తి రంజని 6.45 సూక్తిముక్తావళి 6.50 పాలం పాములు 7.15 సంగీత శిక్షణ 7.30 సంస్కృతపాఠం 7.45 సుబ్బలక్ష్మి సంగీత్ 8.30 కారికేచర్

మ. 12.05 చిత్రతరంగిణి 12.30 కార్మికుల కార్యక్రమము 1.00 కారికేచర్ 1.40 పల్లెపదాలు 2.01 బి. వి. రామన్ బి. వి. లక్ష్మణన్

సా. 5.30 బి. వి. రామన్, బి. వి. లక్ష్మణన్ 5.55 స్థానిక ప్రకటనలు 6.15 గ్రామలక్ష్మి 6.25 వ్యవసాయదారులకు 6.30 చిత్రతరంగిణి 7.15 సంగీతమాల 7.45 యువభారతి 9.30 రమణంజరి 10.00 నేదునూరి కృష్ణమూర్తి 10.35 జనగణమన

### ఎఫ్ యం బి

416.7 మీ

ఉ. 6.00 వందేమాతరం 6.45 సంగీతామృతం 7.30 వీణ 8.45 చిత్రగానం 9.30 ఎమ్. రాజగోపాలశర్మ 10.30 గీతమంజరి

మ. 12.00 మెల్లిపై 12.15 వాద్య సంగీతం 12.30 ఎస్. ఎస్. [illegible] 1.00 ఎస్. [illegible] 1.[illegible] చిత్రగానం [illegible] వాద్యగోష్ఠి

సా. 5.30 సరోజపాటం 5.45 మెల్లిపై 6.00 చిత్రమంజరి 6.30 వాద్యసంగీతం 6.45 చిత్రగానం 8.00 సంధ్యావందనం శ్రీనివాసరావు 10.30 మధురై ఎస్. వైద్యనాథన్ 11.00 జనగణమన.

—:o:—

# కేరళలో మార్క్సిస్టు సిండికేట్ పొత్తు

## కొత్త కాంగ్రెసు ఎ ఐ సి.సి. రసన

పాట్నా, అక్టోబరు 1[illegible]: కేరళలో యిటీవల జరిగిన ఎన్నికలలో సిండికేట్ కాంగ్రెస్ మార్క్సిస్టుల పీపుల్సు ఫ్రంట్ అవగాహన గమనక లేకపోతే కొత్త కాంగ్రెసుకు యింకా ఎక్కువ స్థానాలు లభించి ఉండేవని ఎన్నికల పరిశీలనపై కొత్తకాంగ్రెసు ఎ.ఐ.సి.సి. రూపొందించిన నివేదికలో పేర్కొన్నారు.

ప్రధాని పట్ల గల ద్వేషం వలన సిండికేట్ కాంగ్రెసు ఎవరితోనైనా పొత్తులు కలవటానికి సిద్ధంగా ఉన్నదన్న విషయం బయటపడినట్లు నివేదికలో పేర్కొన్నారు.

# నినదాలు మాత్రమే చేస్తూ పరిపాలన

## ప్రధాని, కొత్త కాంగ్రెస్‌లపై నిజలింగప్ప నిశిత విమర్శ

న్యూఢిల్లీ, అక్టోబరు 13. ఎమర్జెన్సీలు అయితే ఎన్ [illegible] చేయటం, [illegible] దాలు చేయ[illegible] తమాలాడ[illegible] కార్యక్రమం [illegible] రనీ, నీటివలన దేశంలో సోషలిజం రాజనీ సంస్థా కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ నిజలింగప్ప నిన్న ఇక్కడ ఇచ్చట విమర్శించారు.

శాంతియుత పద్ధతుల ద్వారా దేశంలో సోషలిజం నెలకొల్పబడకపోతే దుర్వ్యవస్థ అరికట్టబడ్డ ప్రమాదం తప్పదంటూ యిటీవల ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి జైపూర్‌లో చేసిన ప్రకటనను ఆయన ప్రస్తావించి అనిత ఎవరిని పిలిచిన్నారని అడిగారు.

దక్షిణాత్ర కార్యక్రమాన్ని ప్రభుత్వం అమలు జరుపకపోతే దుర్వ్యవస్థ పూరిత పిల్లవాడ సంభవిస్తుంది. అయితే దక్షాంశ కార్యక్రమమే ప్రగతి సాధనకు తుది చర్య అని అనుకొనరాదు.

కాంగ్రెసు పార్టీ [illegible] శ్రీమతి ఇందిరాగాంధి పరిపాలనను పొగిడ్తూ [illegible] రనీ, నీటివలన దేశంలో సోషలిజం రాజనీ సంస్థా కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ నిజలింగప్ప నిన్న ఇచ్చట విమర్శించారు.

ఉత్తరప్రదేశ్ సంయుక్త విధాయక్ ప్రభుత్వ ఏర్పాటు కాకుండా కోర్టు ఆదేశం బలపరుస్తూ యిటీ రాష్ట్రపతి రాష్ట్రపతి చొరవను నిందించారు.

పాట్నాలో సమీపంలో కొత్తకాంగ్రెసు ఎ.ఐ.సి.సి. సమావేశాలు ఉత్తరప్రదేశ్ ఆ పార్టీ నాయకులు [illegible] లాగే యితరపార్టీల నుండి [illegible] మంత్రులు [illegible] కూడ నార్లమేనని శ్రీ నిజలింగప్ప

# మిగులుపాడిసమస్యనివారణకు 30 లక్షల ఆవుల వధ

## యూరపీయ దేశాల ప్రతిపాదనపై అంతర్జాతీయ సభలో విమర్శ

న్యూఢిల్లీ, అక్టోబరు 13;

ప్రపంచంలో అత్యధికంగా పాడి ఉత్పత్తిచేసే దేశాలు, మిగులు లేకుండా వుండేమేరకు పాడి ఉత్పత్తిని పరిమితం చేయరాదని నిన్న ఇక్కడి 18 వ అంతర్జాతీయ డైరీ ఉత్పత్తి మహాసభలో భారతప్రతినిధి విజ్ఞప్తి చేశారు.

భారత ప్రతినిధి శ్రీ డి. బరోడే, ఎర్పడిన దేశాల తరపున యీ విజ్ఞప్తి చేస్తూ, మిగులు పాడి సమస్యను పరిష్కరించేందుకు ఐరోపా సమిష్టి విపణి (కామన్‌మార్కెట్) దేశాలు 30 లక్షల పాడి యావులను ఏధించే ప్రతిపాదన తలపెట్టినందుకు తీవ్ర విచారం వ్యక్తం చేశారు.

ఈ విధమైన తిరోగమన చర్య అదిలో ఉమ్మడి మార్కెట్ దేశాలకు కొంత లాభకరంగా కనిపించినా, ప్రపంచం దృష్టిలో చూస్తే యిది ఆత్మహత్యా సదృశమైన చర్య కాగలదని ఆయన అన్నారు. బలవర్ధక ఆహారం కొరతతో బాధపడే దేశాల సమస్యలను యిది మరింత హెచ్చు చేయగలదని ఆయన అన్నారు.

ప్రపంచంలో ఆకలి బాధ నిర్మూలించగల సాధన సంపత్తులు వున్నవనీ, అయితే కావలసిందల్లా అందుకు తీవ్రమైన సంకల్పం వుండటమే అనీ ఆయన పేర్కొన్నారు.

వర్తమాన దేశాలు ఎదుర్కొనే మాంస కృత్తుల కొరత తీర్చుటలో, ప్రపంచ పాడి పరిశ్రమ నిర్వహించగల కృషిని గురించి ఆయన వివరించారు.

లోగడ జరిగిన అంతర్జాతీయ క్షీరోత్పత్తి (డెయిరీ) మహాసభలలో, పాలు సమగ్రమైన బలవర్ధక ఆహారం అనీ, అయితే చాలమందికి లభ్యం కావడం లేదనీ ప్రతి శిశువుకు అది జన్మ హక్కు అనీ, కాని ఆ పాలే లేక చాలమంది చనిపోవటం జరిగిందనీ పేర్కొనబడింది.

కొన్ని దేశాలలో అధికంగా పాలు లభ్యం అవుతూ వుండగా, చాలా దేశాలలో అతి తక్కువగా లభించడం జరుగుతున్నదనీ ఆ పరస్పర విరుద్ధతలను సరిచేయాలనీ కూడా లోగడ సమావేశాలలో ప్రకటించబడింది.

—:o:—

# ఒరిస్సామంత్రి ప్రధాన్ హైదరాబాద్ రాక

## స్వతంత్రపార్టీ కార్యకర్తలతో చర్చలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబరు 13: ఒరిస్సా వ్యవసాయ, అంతరంగిక శాఖామంత్రి శ్రీ గంగాధర్ ప్రధాన్ శనివారంనాడు హైదరాబాద్ వచ్చారు. ఆయన లేక్ ఉ్యూ అతిథి గృహంలో ఆంధ్రప్రదేశ్ స్వతంత్రపార్టీ కార్యనిర్వాహక వర్గం సభ్యుడు శ్రీ ఎస్. వి. వంతులును, మరి కొందరు పార్టీ కార్యకర్తలను కలుసుకుని ఒరిస్సాలో పార్టీ వ్యవస్థను గురించి సుమారు గంటసేపు చర్చించారు.

ప్రస్తుత రాజకీయ పరిస్థితుల్లో, ముఖ్యంగా ప్రజాస్వామ్యానికి, రాజ్యాంగం వాగ్దానం చేసిన ప్రాథమిక హక్కులకు తీవ్ర ప్రమాదం ఏర్పడిన తరుణంలో స్వతంత్రపార్టీ నిర్వహించవలసివున్న ముఖ్యపాత్రను గురించి శ్రీ ప్రధాన్ పార్టీ కార్యకర్తలకు వివరించారు. ఒరిస్సాలో స్వతంత్రపార్టీ నాయకత్వానగల మిశ్రమ ప్రభుత్వం సాధించిన భూమిశిస్తు రద్దు, లాభసాటిగా లేని ప్రభుత్వ పరిశ్రమలు ప్రైవేటు పారిశ్రామికులకు స్వాధీనపరచడం వంటి విజయాలను ఆయన వివరంగా తెలియజేశారు.

ఉత్కళ ప్రసంగ, అనే గ్రంథాన్ని మరి కొన్ని గ్రంథాలను ఆయన రంగాభవన్‌లోని స్వతంత్ర యూత్ ఫోరం గ్రంథాలయానికి బహూకరించారు.

శ్రీ ప్రధాన్ నగరంలోని చారిత్రక స్థలాలను సందర్శించారు.

—:o:—

# వాసర్‌కు ఎ.ఐ.సి.సి. జోహార్లు

రాజేంద్రనగర్, అక్టోబరు 13: కొత్త కాంగ్రెస్ ఎ. ఐ. సి. సి. నేడు సంయుక్త అరబ్ రిపబ్లిక్ నాయకుడు గమాల్‌అబ్దుల్ నాసర్‌కు జోహార్లు అర్పిస్తూ, ఆయనను భారత ప్రజలకు గొప్ప మిత్రుడని అభివర్ణించింది.

శ్రీ నాసర్ మృతికి తన గాఢ సంతాపాన్ని వ్యక్తం చేస్తూ ఒక సంతాప తీర్మానాన్ని ఆమోదించింది. ఆయన మృతివల్ల అరబ్ ప్రజలే కాక, ప్రపంచ ప్రజలే తీరని నష్టం పొందారని యీ తీర్మానంలో పేర్కొన్నారు.

వంశతత్వం, పెట్టుబడిదారీ విధానం అన్ని రకాల దోపిడీలపై శ్రీ నాసర్, శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ సాగించిన పోరాటాన్ని యీ సందర్భంగా పేర్కొన్నారు.

ఈ తీర్మానాన్ని పార్టీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ శంకర్‌దయాల్ శర్మ ప్రతిపాదించారు.

నెహ్రూ, నాసర్, టిటోల అవిరళ కృషి ఫలితమే నేడు ఉన్నత స్థానాన్ని ఆక్రమించిన నిబంధ విధానమని యీ తీర్మానంలోపేర్కొన్నారు.

శ్రీ యు తు లు బంధించంద్రదకార్, మణింద్రదనాథ్ బోస్, పట్టం తానుపిళ్ళై, అవ్వర్‌సింగ్‌సెహగల్ ప్రభృతులు మరణానంతరం కూడా యీ తీర్మానంలో సంతాపం తెలిపారు.

సభ్యులందరూ లేచి నిలబడి సంతాప తీర్మానాన్ని ఆమోదించారు.

# 10 అసెంబ్లీసీనాల్లో కొత్త కాంగ్రెసు విజయం

## ఏనిలతల ఫలితాలపై ఎ.ఐ.సి.సి.కి నివేదిక

రాజేంద్రనగర్, అక్టోబరు 13: గత డిసెంబర్‌లో బొంబాయిలో జరిగిన పార్టీ మహాసభ అనంతరం దేశంలో జరిగిన ఉప ఎన్నికల ఫలితంగా రాష్ట్ర శాసన సభలలో పది స్థానాలను, లోక్‌సభలో ఒక స్థానాన్ని కొత్త కాంగ్రెస్‌కు నికరంగా సంపాదించింది.

ఉప ఎన్నికల ఫలితాలపై ఎ. ఐ. సి. సి.కి పార్టీ కేంద్ర కార్యాలయం నేటి ఉదయం అందజేసిన నివేదికలో యీ విషయం పేర్కొన్నారు.

ఈ కాలంలో శాసనసభలకు 27 ఉప ఎన్నికలు జరిగాయి. పార్టీ 20 స్థానాలకు పోటీ చేసి, 11 స్థానాలను గెలుచుకుంది. ఈ 27 లోను అవిభక్త కాంగ్రెస్‌కు గల స్థానాలు 9. వీరిలో ఆరుగురు సిండికేట్ అనుచరులని నివేదికలో పేర్కొన్నారు.

ఈ ఎనిమిది నెలలలోను లోక్‌సభకు ఏడు ఉప ఎన్నికలు జరిగాయి. వీటిలో కొత్త కాంగ్రెస్ మూడు స్థానాలను సంపాదించగా, బి. కె. డి., హిందూమహాసభ, బంగ్లా కాంగ్రెస్, జార్‌ఖండ్ పార్టీలకు ఒక్కొక్క స్థానం లభించాయి.

ఎన్నికలు జరిగిన ఏడు స్థానాలలోను అవిభక్త కాంగ్రెస్‌కు మూడు స్థానాలు ఉన్నాయి. వీరిలో ఒకరు సిండికేట్‌కు చెందినవారు.

ఈ వివేదికలో కేరళ మధ్యంతర ఎన్నికలను గురించి పేర్కొనలేదు. దీనిపై వేరుగా నివేదిక సమర్పించారు.

ఈ ఉపఎన్నికలలో కాంగ్రెస్ విజయం శ్రీమతి ఇందిరాగాంధి, శ్రీ జగ్జీవన్‌రాంల నాయకత్వంలోని కాంగ్రెస్ పార్టీ ప్రజాస్వామ్య సోషలిస్టు పార్టీ లౌకిక విధానాలకు ప్రజలు వోటు చేయడమేనని నివేదికలో పేర్కొన్నారు.

# కుల, వర్గ రహిత సమాజ నిర్మాణం

## కొత్తకాంగ్రెస్ అధ్యక్షుని ఉద్బోధ

రాజేంద్రనగర్, అక్టోబరు 13 దోపిడీ విధానాన్ని నిర్మూలించడానికి, శాంతియుత ప్రజాస్వామ్య పద్ధతుల ద్వారా కుల, వర్గ రహిత సమాజాన్ని నిర్మించడానికి పురి నిశ్చయులమై పన్నామనీ, అందుకు దారిద్ర్యం, మతతత్వం, ప్రాంతతత్వాలు నిర్మూలించి కృషి చేయవలసిందనీ కొత్త కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ జగ్‌జీవన్‌రాం నేడు కాంగ్రెసు వాదులకు విజ్ఞప్తి చేశారు.

కొత్త కాంగ్రెసు ఎ. ఐ. సి. సి. సమావేశం జరిగేచోట జండాచౌక్‌వద్ద త్రివర్ణ పతాకాన్ని శ్రీ జగ్‌జీవన్‌రాం ఎగురవేస్తూ శాంతి, అభ్యుదయాల సాధనకు యిది ఒక్కటే మార్గమన్నారు.

370 మంది సేవాదళ్ వాలంటీర్లు పతాకానికి ప్రణామం చేశారు. ఈ ఉత్సవంలో పాల్గొన్న వారిలో ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరా గాంధి, కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి, ఎ శాంగమంత్రి శ్రీ స్వరణ్‌సింగ్, ఇతర కేంద్ర మంత్రులు ఉన్నారు.

శ్రీ జగ్‌జీవన్‌రాం ప్రసంగిస్తూ, బ్రిటిష్ పార్లమెంటులో యీ పతాకం దేశ ప్రజల స్వాతంత్ర్య కాంక్షకు ప్రతిబింబమనీ, నేడు ప్రజాస్వామ్యం, లౌకిక, సోషలిస్టు విధానం, శాంతి, సోషలిజంలకు, అన్ని రకాల దోపిడీల నిర్మూలనకు స్త్రీ పురుషుల మధ్యనూ, వ్యక్తుల మధ్యనూ సమానత్వానికి యీ పతాకం చిహ్నమనిలన్నారు.

ఈ లక్ష్యాల సాధనకు సర్వస్వాన్నిత్యాగం చేయాలని మనం మనలను పతాకం కోరుతున్నదన్నారు. అంతేగాక ఇతర దేశాలు సాధించిన మానవతా విలువలను మన్నించడానికి కూడా మనం సిద్ధం కావాలన్నారు.

ఆయన ఇంకా ఇలా అన్నారు

"స్వాతంత్ర్య పోరాటం సమయంలో యీ జండా భారతజాతి ఆశయాలకు చిహ్నం.

నేడిది మన పార్టీ పతాకం. మనం సాధించదలచిన ప్రతిలక్ష్యాన్ని శాంతియుత పద్ధతులలో సాధించాలని యీ పతాకం మనకు గుర్తుచేస్తోంది. హింస, దౌర్జన్యాలను విడనాడాలని మనకు యీ జెండా ఉద్బోధిస్తోంది. ఎందుచేతనంటే హింసవల్ల మన అభివృద్ధి కుంటు పడుతుంది. అది మనకు ఎంత మాత్రం అభ్యుదయ మార్గం చూపదు.

"ఈ పతాక ఆశయాలకు కట్టుబడి ఉండడం నేడు ఎంతయినా అవసరం. ఈ ఆశయాల సాధనవల్ల మాత్రమే మనం దారిద్ర్యాన్ని, దోపిడీని నిర్మూలించి, సోషలిజం యుగంలో ప్రవేశించగలం."

ఈ ఉత్సవ వందేమాతరం గీతాలాపనతో ప్రారంభమైంది. పతాకావిష్కరణ అనంతరం సేవాదళ్ వాలంటీర్లు "జండా ఊంచా రహే హమారా" గీతాన్ని పాడారు. 'జనగణమన' గేయంతో ఉత్సవం ముగిసింది.

# పాకిస్తానుకు ఆయుధాల విక్రయం పునరుద్ధరణకు అమెరికా ఆయుధ సరఫరా

## —సెనెటర్ ఫ్రాంక్ చర్చి విమర్శ

వాషింగ్టన్, అక్టోబర్ 13:

పాకిస్తానుకు ఆయుధాల విక్రయం పునరుద్ధరణకు అమెరికా ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని సెనెట్ సమావేశంలో తాను వ్యతిరేకించగలనని డెమొక్రాటిక్ పార్టీ సభ్యుడు సెనెటర్ ఫ్రాంక్ చర్చి నిన్న ఇక్కడి చెప్పారు.

అమెరికా విదేశాంగశాఖ గతవారంలో తీసుకున్న నిర్ణయం భారత్, పాకిస్తాన్‌ల మధ్యగల వివాదాన్ని మరింత తీవ్రతరం చేస్తుందనీ, ఆ రెండు దేశాలమధ్య ఆయుధ పోటీని పెంచుతుందనీ సెనెటర్ చర్చి విమర్శించారు.

భారత్‌ను పాకిస్తాన్ తన ఏకైక శత్రువుగా పరిగణిస్తున్నందున అది ధాడికి ఉపయోగించే విమానాలను ఢిల్లీపైనే ఎక్కుపెట్టి వుంచుతుందనీ, అట్టి పరిస్థితిలో రాకెట్ వంటి కీలకమైన ఆయుధాలను భారత్ సంపాదించుకునే అవసరం ఏర్పడుతుందని ఆయన అన్నారు.

అమెరికా గనుక పాకిస్తాన్‌కు ఆయుధ సరఫరా కొనసాగిస్తే ఆయుధ పోటీ పెరిగి భారత్, పాకిస్తాన్‌ల మధ్య మరొకసారి పెద్ద యుద్ధం జరుగుతుందని ఆయన అన్నారు.

ఈసారి అమెరికా పాకిస్తాన్‌కు దాదాపు 30 కోట్ల రూపాయల విలువగల ఆయుధాలను సరఫరా చేయగలదని తెలియవచ్చింది.

—:o:—

# ఒలేరియాకు భారత్ ఎగుమతులు

## వచ్చే ఏడాదిలో పెరుగుదల

న్యూఢిల్లీ, అక్టోబరు 13: వచ్చే ఏడాదిలో భారత్ నుంచి కాకిరాయి, చర్మపు వస్తువులు, పండ్లు మరింత హెచ్చుగా బల్గేరియా దిగుమతి చేసుకుంటుంది.

అక్టోబరు 10వ తేదీన సోఫియాలో రెండు దేశాల మధ్య కుదిరిన వాణిజ్య ఒప్పందం ప్రకారం భారత్ నుంచి బల్గేరియాకు ఎగుమతులు పెరుగుతున్నవి.

1971లో బల్గేరియా నుంచి మనదేశానికి ప్రత్యేక ఉక్కు, పుండులు, రసాయనాలు, ఎరువులు, ట్రాక్టర్లు, ఇతరయంత్ర సామగ్రి దిగుమతి చేయబడతాయి.

భారత్ నుంచి చేనేత వస్త్రాలు, ఆటవస్తువులు, పాదరక్షలు దిగుమతి చేసుకోవటంపట్ల బల్గేరియా ఆసక్తి చూపుతున్నది.

# రాజకీయ తీర్మానంపై చర్చ

(1వ పేజీ తరువాయి)

చేయాలి.

ఈ తీర్మానాన్ని సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ ఎస్. నిజలింగప్ప (పశ్చిమ బెంగాల్) తీర్మానాన్ని బలపరుస్తూ, సంస్థా కాంగ్రెసును తీవ్రంగా విమర్శించారు. ఈ సంస్థా కాంగ్రెస్ రాజకీయంగా మరణించిందనీ, సంస్థా కాంగ్రెస్ నాయకత్వాన్ని వీర్పడనీ సంస్థా కాంగ్రెస్ ఏకైక లక్ష్యమనీ, ఆయన అన్నారు.

శ్రీ జవాన్ దేవయాంగ్ మంత్రిగా పనిచేసిన ఉత్తర్‌ప్రదేశ్‌లో పరిస్థితులు మరీ విషమించిపోయాయనీ సంస్థా కాంగ్రెసు నాయకులు శ్రీ కామరాజ్ లాటివల తిరుచినాపల్లిలో చేసిన ప్రకటనను యీ సందర్భంగా శ్రీ రే ప్రస్తావించారు.

ఇది కొత్తకాంగ్రెస్ నాయకులలో చీలిక సృష్టించడానికి సంస్థా కాంగ్రెస్ నాయకులు చేస్తున్న నీచమైన ప్రయత్నమనీ, దేశీయాంగ మంత్రిగా ఎవరున్నా విధానం ఒకటిగానే వుంటుందని ఆయన అన్నారు.

కొత్తకాంగ్రెస్ ప్రణాళికలోని ప్రజాస్వామిక సోషలిస్టు పార్టీలన్నింటికన్నా గొప్పదని శ్రీ ఢాంగ్లాటూ, కేవలం రాజకీయ స్వాతంత్ర్యం చాలదు గనుక ఆర్థిక స్వాతంత్ర్యం కూడా సాధించి నూతన భారతాన్నిని నిర్మించాలని, యీ లక్ష్యాన్ని నెరవేర్చగలిగితే తమ పార్టీ ఒక్కటేనని శ్రీ రే చెప్పారు.

ఉత్తరప్రదేశ్‌లో మైజారిటీపక్షం మంత్రులందరినీ బర్తరఫ్‌చేసి సంక్షోభం సృష్టించినందుకు ఆయన శ్రీ చరణ్‌సింగ్‌కు విమర్శించారు. రాష్ట్రపతి పాలనకు గవర్నర్ సిఫార్సు చేయడాన్ని ఆయన సమర్థించారు.

కొత్తకాంగ్రెస్ కమ్యూనిజంవైపు మొగ్గుతున్నదన్న ఆరోపణను ఆయన ఖండించారు. దశబంధుచిత్తరంజన్‌దాస్, జవహర్‌లాల్‌నెహ్రూల వంటి జాతీయ నాయకులను కూడా ఎప్పుడో ఒకప్పుడు కమ్యూనిస్టులనూ ముద్రవేయడం జరిగిందని ఆయన అన్నారు. అభివృద్ధి నిరోధకులు, తమ అవసరం తీరడం కోసం, ప్రగతిశీలురందరినీ అభివృద్ధి నిరోధకులుగా పేర్కొంటారని ఆయన విమర్శించారు.

కేంద్రహోంమంత్రి శ్రీ కె. డి. మాలవ్య తీర్మానాన్ని బలపరుస్తూ, కాంగ్రెసు విధానాలను అమలు పర్చడానికి గడచిన ఏడాదిన్నరలో జరిగిన కృషి, గత 20 సంవత్సరాలలోను జరుగలేదని, బెంగుళూరు సమావేశానంతరం కాంగ్రెస్ "పరిఢవిల్లుతోందని చెప్పారు.

జవహర్‌లాల్‌నెహ్రూ కాలంలోనైతే సోషలిజాన్ని ప్రయత్నించినప్పుడల్లా, పెద్దశక్తులు ఆయనను వెనక్కు లాగేవని, కాంగ్రెస్ అప్పుడు ఒక మిత్రమ గుంపుగా వుండడమే, దీనికి కారణమని శ్రీ మాలవ్య పేర్కొన్నారు.

అభివృద్ధి నిరోధక పక్షాలు ఒక మహా సంఘటనగా రూపొందినా విజయం సాధించజాలవని, కేరళ, పంజాబ్‌లలో ఇటీవల జరిగిన ఎన్నికలు ఋజువు చేశాయని ఆయన చెప్పారు.

ఉత్పత్తి పెరిగితే, సంపద పెరిగే కొత్త ఆర్థిక విధానాన్ని రూపొందించాలని ఆయన సూచించారు. విప్లవాత్మక ఆర్థిక వ్యవస్థ వుండవలసిన తీరును గురించి, ఆర్థిక వ్యత్యాసాలు తొలగించే విధానం గురించి సూచన లివ్వడానికి చిన్న ఉపసంఘాలను ఎ. ఐ. సి. సి. నియమించాలని ఆయన అన్నారు. అక్రమంగా కొద్దిమంది చేతుల్లో కేంద్రీకృతమైవున్న సంపదను స్వాధీన పరుచుకుని తిరిగి పంచిపెట్టాలని, ఆయన సూచించారు.

కేంద్ర ఉక్కు, భారీ ఇంజనీరింగ్ శాఖా మంత్రి శ్రీ బలిరాం భగత్ మాట్లాడుతూ సామ్యవాద శకాన్ని ప్రవేశపెట్టడానికి కేంద్రంలోని కొత్త కాంగ్రెసు ప్రభుత్వం కృతనిశ్చయంతో వున్నదని, అన్నారు.

దశసూత్ర ఆర్థిక కార్యక్రమం అమలుకు అవరోధాలు కల్పిస్తున్న శక్తులను ఆయన తీవ్రంగా విమర్శించారు. అభివృద్ధి నిరోధక శక్తులతో పార్టీలు తమ పార్టీ విజయం సాధిస్తుందనడంలో తప్పు కలుగుతుందనీ సంగీహం లేదని ఆయన చెప్పారు.

నిరుద్యోగ సమస్య, వ్యవసాయం, విద్యా మంత్రిత్వశాఖ యువజనులలో నిరుద్యోగం నానాటికీ పెరుగుతూ తుండడంపట్ల తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తూ, ఈ సమస్యను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలని తమ ప్రభుత్వం కృత నిశ్చయంతో వున్నదని శ్రీ నగర్ ధృఢంగా చెప్పారు.

శ్రీ రామసుందరదాస్ (బీహార్) ఆవేశంతో ప్రసంగిస్తూ, తాను ఏ రకమైన సానుభూతిని వాంఛిస్తున్నదో ఎ. ఐ. సి. సి. స్పష్టం చేయాలని కోరారు. జనసంఘంతో సహా అన్ని పార్టీలు సోషలిజం గురించి మాట్లాడుతున్నవనీ, కొత్త కాంగ్రెస్ పార్టీ ఏరకం సోషలిజంకు కట్టుబడి వున్నదో తెలుసుకోవాలని ప్రజలు అనుకోవడం సహజమనీ ఆయన అన్నారు. ప్రధానమంత్రి మాట్లాడుతున్నవారిలో కొంతమందికికూడా ఆమె కోరే సోషలిజం ఎలాంటిదో తెలిసినట్లు లేదని, ఆయన వ్యాఖ్యానించారు.

సోషలిజం అంటే అరాచకంపై ఆదుపులేక పోవడమూఅని ఆయన ప్రశ్నించారు. రాజులకు, పేదకార్మికులకు కూడా రాజ్యాంగం వోటుహక్కు యిచ్చిందని, అంటే భారతదేశం ఆర్థిక విప్లవంతోబాటు, సాంఘిక విప్లవంకూడా కోరుతున్నదనిఅర్థమని ఆయన అన్నారు. కమతాలపై పరిమితులతో చిన్న రైతులను శిక్షించి, పెట్టుబడిదారులను బహుమానిస్తూనన్న అపోహలను సమావేశం తొలగిస్తున్నదన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు.

శ్రీ ఎస్. నారాయణ (ఆంధ్రప్రదేశ్) మూడు సవరణలు ప్రతిపాదించారు. కొట్టవచ్చినట్టు కనిపించే వినియోగ స్థానే అక్రమమైన, అర్థరహితమైన, దుబారా వినియోగం అన్నమాటలు చేర్చాలన్నది ఒక సవరణ. ఒక కుటుంబాన్ని దాని పరిణామాన్నిబట్టి పరిగణనలోకి తీసుకుని కమతాల పరిమితి నిర్ణయించాలన్నది రెండవది. భూ సంస్కరణలను సక్రమంగా, శక్తివంతంగా అమలు పర్చాలన్నది మూడవ సవరణ. ఇది జరగాలంటే, ప్రభుత్వం ఉద్యోగాలను, అర్హతలను అధికారులకు సక్రమంగా బోధపర్చటం అవసరమని ఆయన చెప్పారు.

రాష్ట్రాలలో భూసంస్కరణల అమలు సంతోషప్రదంగాలేదని శ్రీ నారాయణ అన్నారు. వారి ఉద్దేశ్యాలు మంచివైనప్పటికీ, నిర్వహణ సరిగా లేదనీ, నిర్వహణనుబట్టే ప్రజలువారిపై తీర్పు యిస్తారనీ, ఆయన చెప్పారు.

శాయశక్తులా కృషి చేసిన మాట నిజమే అయినా, జరగవలసింది చాలా వున్నదని ఆయన చెప్పారు. కేవలం తీర్మానాలుచేసి విశ్రాంతి తీసుకుంటే చాలదని సోవియా కోటిస్థర చొప్పున మన జనాభా పెరుగు తున్నదని మర్చిపోరాదని, ఆయన అన్నారు. ప్రజలు నిరాశతోవుండిపోతే, అసంతృప్తిగలవారు కోపోద్రిక్తతతో తిరుగుబాటు దేసేవారి సంఖ్య పెరుగు తుందని ఆయన హెచ్చరించారు.

శ్రీ ఆర్. ఎస్. పాండే (మహారాష్ట్ర) మాట్లాడుతూ, బ్యాంకుల జాతీయీకరణను, రాజ భరణాల రద్దును బలపర్చారు.

—:o:—

## హైదరాబాదులో సబ్సిడీ పాలపథకం

హైదరాబాద్, అక్టోబరు 13: సబ్సిడీ పాలసరఫరా పథకంక్రింద తక్కువ ఆదాయం గల కుటుంబాలవారికి ఎన్నిక చేసిన కేంద్రాలలో పాల సరఫరా సంస్థవారు లీటరు 66 పైసలకు డబుల్‌టోన్డ్ పాలు సప్లయి చేస్తారు.

అక్టోబరు 16 నుంచి ఎన్నిక చేసినకేంద్రాలలో మూడు ఛాంతం కొవ్వుగల టోన్డ్‌పాలు లీటరు 80 పైసలకు సప్లయి చేస్తారు. నెలకు రెండువందల రూపాయలు అంతకంటేఎక్కువ ఆదాయం వచ్చే వారు సబ్సిడీపాలసరఫరా పథకం కింద పాల్‌పాజెక్టుకు చెందిన ఆయావార్డు అధికారుల నుంచి కార్డులు పొందవచ్చు.

# యు.పి.లో త్వరలోనే కొత్త కాంగ్రెస్ అధ్యక్షాయనప్రభుత్వం

## జగ్జీవనరాంఆశాభావం:సంయుక్తవిధాయక్ దళ్ మెజారిటీపై కాంగ్రెస్ అధ్యక్షుని సవాల్

రాజేంద్రనగర్, అక్టోబరు 13:

అద్యతన భావిలో ఉత్తరప్రదేశ్‌లో కొత్తకాంగ్రెస్ నాయకత్వాన ప్రత్యామ్నాయ ప్రభుత్వం ఏర్పడి, రాష్ట్రపతి పాలన రద్దు కాగలదన్న ఆశాభావాన్ని కొత్తకాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ జగ్జీవన్‌రామ్ నేడు వ్యక్తం చేశారు.

ఎ. ఐ. సి. సి. లో శ్రీ జగ్జీవన్‌రామ్ అధ్యక్షోపన్యాసమిస్తూ, ఉత్తరప్రదేశ్‌లో రాజకీయ సంక్షోభం ఏర్పడిందని, రాష్ట్ర గవర్నర్ అటార్నీజనరల్ అభిప్రాయం తెలుసుకున్న తర్వాత ముఖ్యమంత్రి శ్రీ చరణ్‌సింగ్ అధికారములో కొనసాగే హక్కును కోల్పోయారన్న నిర్ణయానికి వచ్చారని అన్నారు.

రాజీనామా చేయవలసిందిగా గవర్నర్ చేసిన విజ్ఞప్తిని శ్రీ చరణ్‌సింగ్ పాటించనందున రాజ్యాంగ విచ్ఛిత్తి జరిగిందని అందుకు రాష్ట్రపతి పాలన విధించారని ఆయన అన్నారు.

ఉత్తరప్రదేశ్‌లో తమకు మెజారిటీ కలదని సంయుక్త విధాయక్‌దళ్ నాయకులు చేస్తున్న ప్రకటనలను శ్రీ జగ్జీవన్‌రామ్ సవాలుచేశారు.

సంయుక్త విధాయక్ దళ్‌లోని విభాగాలు చెబుతున్నట్టు ఉత్తరప్రదేశ్ శాసన సభలో ఎక్కువమంది సభ్యుల మద్దతు ఎస్. సి. డి. నాయకుడు శ్రీ టి. ఎస్. సింగ్‌కు మద్దతు వున్నట్లయితే ఆ విషయం ఉత్తరప్రదేశ్ గవర్నర్‌కుచెప్పవలసి వుందని ఆయన అన్నారు. వారికి అంత మద్దతు లేదని నాకు తెలుసు. ఎక్కువ మంది బి. కె. డి. సభ్యులు అప్పుడే పార్టీని విడిచి వచ్చివేశారు అని ఆయన అన్నారు.

బి. కె. డి. లో చీలికలను ప్రధాని ప్రోత్సహిస్తున్నట్లు శ్రీ చరణ్‌సింగ్ చేసిన ఆరోపణలను శ్రీ జగ్జీవన్‌రామ్ ఖండించారు.

కొత్త కాంగ్రెస్‌లో చేర దలచుకున్న కొందరు బి. కె. డి. సభ్యులు ప్రధాని లక్నో సందర్శించడానికి ముందే ఆ విధంగా చేరారని ఆయన అన్నారు.

ఉత్తరప్రదేశ్‌లో మితవాద అభివృద్ధి నిరోధక శక్తులతో బి. కె. డి. పాత్ర కారణంగానే కొందరు బి. కె. డి. సభ్యులు ఆ పార్టీని విడిచి పెట్టారని ఆయన అన్నారు.

—:o:—

లక్నో, అక్టోబరు 13: సంయుక్త విధాయక్‌దళ్ నాయకుడు శ్రీ త్రిభువన నారాయణసింగ్ నేడు యు. పి. గవర్నరు డాక్టర్ బి. గోపాలరెడ్డితోనూ, రాష్ట్ర రాజకీయ పరిస్థితులను గురించి చర్చించారు.

# ఇందిరాగాంధి పరచిత్రం

## కాంగ్రెస్ సభ్యుల చొక్కాలపై ఎలంకరణ

రాజేంద్రనగర్, అక్టోబర్ 13— కొత్త కాంగ్రెసు ఎ. ఐ. సి. సి. సభలకు హాజరవుతున్న అనేక మంది కాంగ్రెసు సభ్యులు, కార్యకర్తలు శ్రీమతి ఇందిరా గాంధి వర్ణ చిత్రం గల చిన్న బొమ్మలను చొక్కాలకు తగిలించుకున్నారు.

నిన్నరాత్రి జరిగిన కాంగ్రెసు కార్యవర్గ సమావేశంలో బీహారు ముఖ్యమంత్రి శ్రీ దరోగ్‌ప్రసాద్‌రాయ్ శ్రీమతి గాంధి చిత్రం గల బొమ్మను తమ షర్టు కుచీనీను గుచ్చి తగిలించుకున్నారు. ఇది తెల్లవారే సరికి కాంగ్రెసు సభ్యులకు, కార్యకర్తలకు ఫ్యాషన్‌గా మారిపోయింది.

కాంగ్రెసు పతాకంలో ఉండేమూడు రంగులు గల రిబ్బన్‌కు శ్రీమతి గాంధి బొమ్మను జతపరిచి చొక్కాలకు పెట్టుకున్నారు.

# బోధనా భాషపై పంజాబ్ ప్రభుత్వం ఉత్తర్వుపై స్టే

న్యూఢిల్లీ, అక్టోబరు 13: హిందీ లేదా ఇంగ్లీషు భాషలో పరీక్షలు వ్రాయగోరే విద్యార్థులు పంజాబీభాషలోనే విద్య నేర్వాలని, పరీక్షలు వ్రాయాలని ఆదేశిస్తూ పంజాబ్ ప్రభుత్వం జారీచేసిన ఒక సర్క్యులర్ అమలును నిలుపుచేస్తూ సుప్రీం కోర్టు నేడు ఉత్తర్వులు జారీ చేసింది.

ప్రీ యూనివర్శిటీ తరగతులలోని విద్యార్థులు సైన్స్‌తో సహా అన్ని అంశాలను పంజాబీలోనే చదువుకోవాలని ఈ సర్క్యులర్ ఆదేశించడం జరిగింది. ఈ సర్క్యులర్ గత జూలై 2 వ సవరించబడింది.

భటిండాలోని డి. ఎ. వి. కళాశాల, పరి కొందరు ఇతరుల దరఖాస్తుపై సుప్రీం కోర్టు నేడు తన ఉత్తర్వు జారీ చేసింది. 1961 పంజాబ్ విశ్వవిద్యాలయ చట్టం చెల్లుబాటును సవాలుచేస్తూ వారు దాఖలు చేసిన ప్రధాన దరఖాస్తు విచారణ ముగిసే వరకు ఈ స్టే అమలులో వుంటుంది.

—:o:—

# పెద్దఎమ్మెనూరులో తగాదాలు

## అయిదుగురి అపహరణ

కర్నూలు, అక్టోబరు 13: కోయిలకుంట్ల తాలూకా పెద్ద ఎమ్మనూరులో పంచాయితీఅధ్యక్షునికి చెందిన ముఠాలో అయిదుగురిని ప్రతిపక్షం వారు ఎత్తుకు పోయినట్లు జిల్లా పోలీసు సూపరింటెండెంట్‌కు చేరిన సమాచారం వివరించి తెలుస్తున్నది.

తుపాకులతో కాల్పులు జరుపుకోగా గత శుక్రవారం ఒకరు మరణించారు. మరొకరు గాయపడ్డారు. గ్రామస్తులు భీతావహులైనారు. నంద్యాల డిప్యూటీ పోలీసు సూపరింటెండెంట్ హుటాహుటిని అక్కడకు వెళ్లి కేసు దర్యాప్తు చేస్తున్నారు. (స్వ.వి.)

# విశాఖపట్నం ఉక్కు కర్మాగారం

## స్థల నిర్ణయం

విశాఖపట్నం, అక్టోబరు 13; విశాఖపట్నంలో నెలకొల్పబోయే ఉక్కు కర్మాగారం గాజువాక, కణితి, బాలచెరువు ప్రాంతంలో జరుగవచ్చు. ఛత్తీస్‌గఢ్‌లోని స్థల నిర్ణయక సంఘం వారుకూడా పైన్నిర్ణయం పట్ల సుముఖతను వ్యక్తపరిచినట్లు తెలుస్తున్నది.

ప్రస్తుతం అనుకుంటున్నదాని ననుసరించి ఉక్కు కర్మాగారానికి ఆరువేల ఎకరాలను కేటాయిస్తారట.

గాజువాక గ్రామం బ్రహ్మరథంపై కూడ రిగా ఉంది. ఒకవైపున కణితితోను మరొక వైపున బాలచెరువులోను రహదారి సౌకర్యం ఉంది మధ్యలో కొద్ది గ్రామాలు ఉన్నాయి.

స్థల నిర్ణయం జరిగిడంతో వివాదాలు సమసిపోతాయి. ఆ ప్రాంతంలో మరింత బాగా పరిశీలన జరుగుతుంది. నిపుణుల సంఘాలు సమూహారూపొందిస్తారు. హిందూస్థాన్ ఉక్కుకర్మాగారం నిపుణులు త్వరలోయిక్కడకురానున్నారు. (స్వ.వి)

—:o:—

# ప్రధాని చే వందేమాతరం గీతాలాపన

రాజేంద్రనగర్, అక్టోబరు 13 కొత్త కాంగ్రెసు ఎ. ఐ. సి. సి. సమావేశంలో వందేమాతరం గీతాన్ని ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి ముందుగా పా

## గంటల పంచాంగం

శ్రీధరనామసంవత్సరం. ఆశ్వయుజ శు. పూర్ణిమ
1970 సం. అక్టోబరు 14 బుధవారం
బహుళ పూర్ణిమ: రా. 1.51, ఉత్తరాషాఢ: రా. 8.03, శేషం తె. 5.44 వర్జ్యం: సా. 6.53 మొదలు 8.20 వరకు.
1970 సం. అక్టోబరు 15 గురువారం
బహుళ పాడ్యమి: రా. 11.01, అశ్విని: రా. 3.44, వర్జ్యం: రా. 12.04 మొదలు 1.32 వరకు.

## ఆంధ్రపత్రిక

(మొదటి పుట తరువాయి)

...మొదలు పేరుగా మారిపోయింది. ఇటువంటి ఆలోచనలు ఎంతటివి అన్నవి ఎవరికీ తెలియవు

# డిశంబర్ వరకు తూర్పుపాక్ శరణార్థుల వలస తప్పదు

## కొత్త కాంగ్రెస్ ఐ. సి. సి. కి సమర్పించిన పత్రంలో కేంద్రమంత్రి సంజీవయ్య వెల్లడి

ఢిల్లీ, అక్టోబర్ 13: ఈ సంవత్సరం డిశంబరులో పాకిస్తాన్‌లో ఎన్నికలు జరిగే వరకు తూర్పు పాకిస్తాన్ నుండి శరణార్థులు రావడం యిదేవిధంగా కొనసాగుతుందని భారత ప్రభుత్వం భావిస్తున్నది.

కొత్త కాంగ్రెసు కార్యవర్గ సభ్యురాలయిన కేంద్ర కార్మిక పునరావాస మంత్రి శ్రీ సంజీవయ్య కొత్త కాంగ్రెసు ఎ.ఐ.సి.సి.కి సమర్పించిన ఒక పత్రంలో యీ విషయం తెలియజేస్తూ, పాక్ నుండి వస్తున్న శరణార్థుల సమస్యపై అప్పుడే తమ శాఖ గట్టిగా పరిశీలన జరుపుతున్నట్లు తెలిపారు.

శరణార్థుల నివాసానికి శిబిరాల ఏర్పాటుకు అవసరమైన సదుపాయాలు అప్పటికప్పుడే రూపొందించబడినవి. మొత్తం ఎంతమంది శరణార్థులు రాగలరని అంచనా వేశారో తెలుపవలసినదిగా హోం, విదేశాంగ శాఖలను కోరటం జరిగింది అని శ్రీ సంజీవయ్య పేర్కొన్నారు.

ప్రస్తుతం సరిహద్దులో మతపరమైన ఉద్రిక్తత లేకపోయినా, అప్రమత్తత అవసరమని ఈ పత్రంలో పేర్కొన్నారు.

పునరావాసపు ఏర్పాట్లను గురించి తనకి తీయటానికి ఒక సంస్థాన్ని నియమించాలన్న ప్రతిపాదనను శ్రీ సంజీవయ్య తోసిపుచ్చారు. శిబిరాల అధికారులు నుండి నెలవారీ, క్షణవారీ నివేదికలు తమ శాఖకు అందుతూనే ఉన్నాయని ఆయన అన్నారు.

—:o:—

## ప్రభుత్వ వాణిజ్యసంస్థ ద్వారా 8.1% దిగుమతి

### ఎల్.ఎన్. మిశ్రా వెలడి

న్యూఢిల్లీ, అక్టోబర్ 13: ప్రస్తుత సంవత్సరంలో జరిగే దిగుమతులలో సుమారు 80 శాతం మేరకు ప్రభుత్వ రంగంలోని సంస్థల ద్వారానే జరుగుతాయని కొత్త కాంగ్రెసు కార్యవర్గానికి సమర్పించిన ఒక పత్రములో కేంద్రమంత్రి శ్రీ ఎల్.ఎన్. మిశ్రా వెలియజేశారు.

పెట్రోలియ్ దేశాలు, వర్ధమాన దేశాలలోని ప్రభుత్వ వ్యాపార సంస్థలతోను, పశ్చిమ యూరప్, అమెరికా, జపాన్‌లలోని అంతర్జాతీయ వాణిజ్య సంస్థలతోను సంబంధాలను వృద్ధి చేసుకునేటట్లు భారత ప్రభుత్వ వాణిజ్య సంస్థను ప్రోత్సహించటం జరుగుతున్నదని కూడా ఆ పత్రంలో పేర్కొన్నారు.

జనవరి, రబ్బరు వంటి వస్తువుం, [illegible] లాభ [illegible] సంస్థగా ప్రభుత్వ [illegible] వస్తున్నట్లుకూడా [illegible] పేర్కొన్నారు.

[illegible] పరికరాల సరఫరా [illegible] పేర్కొన్నారు. అవసరమైన ప్రణాళికలను రూపొందించినట్లుకూడా ఆ పత్రంలో శ్రీ మిశ్రా పేర్కొన్నారు.

విదేశాలలో భారత్‌కు తేయాకును ఎగుమతి చేయటానికై తేయాకు సంస్థను కూడా ఏర్పాటు చేయటానికి అవసరమైన ప్రతిపాదనను రూపొందించినట్లుకూడా ఆయన పేర్కొన్నారు.

## కాశ్మీర్ శాసన మండలిలో ఇద్దరు సభ్యుల కొటాట

శ్రీనగర్, అక్టోబరు 13: జమ్ము-కాశ్మీర్ శాసనమండల సమావేశంలో నిన్న ఇద్దరు సభ్యులు కొట్టుకున్నారు. సందర్భంలో ఇలాంటి హేయమైన సంఘటన ఇదివరలో ఎన్నడూ జరుగలేదు.

రాష్ట్రంలోని రిక్రూట్‌మెంట్ బోర్డుల రద్దును కోరుతూ ఒక సభ్యుడు ప్రతిపాదించిన తీర్మానంపై కొత్తకాంగ్రెస్ సభ్యులు శ్రీ నజీర్‌అహ్మద్ సామ్నాని, శ్రీ చునీలాల్‌శర్మలు మొదట బాగా మర్షణపడి ఆ తర్వాత కొట్టుకున్నారు.

మండలి అధ్యక్షులు శ్రీ ఎస్. ఎస్. వకేదార్ సర్దుబాటు చేయడానికి ఎంతో ప్రయత్నించారు. సభనుంచి సభ్యులను తొలగించడానికి ఒక దశలో ఆయన రక్షక భటులను పిలిచారు.

కాని సభ్యులిద్దరు సభనుంచి వెళ్లడానికి నిరాకరించారు. అంత సభను నిర్మీతకానికి ఒక గంటముందు వాయిదా వేశారు.

సభను వాయిదా వేయడానికిముందు అధ్యక్షుడు మాట్లాడుతూ సన్నుల అసభ్యప్రవర్తన వల్ల సభా కార్యాదేబ్బ తిన్నదనీ, ఈ విషయాన్ని తీవ్రమైనదిగా ప్రభుత్వ పార్టీ సభ్యులు పరిగణించాలనీ అన్నారు.

—:o:—

బోర్‌పూర్, అక్టోబర్ 13: తాష్కెంట్‌లో మాజీ ప్రధాని శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి మృతిపై న్యాయవిచారణ జరిపించే ఆలోచన ప్రస్తుతం కేంద్రప్రభుత్వానికి లేదని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి శ్రీ రామ్‌నివాస్‌మిర్ధా నిన్నిక్కడ విలేకరులతో అన్నారు.

## ఎలక్ట్రానిక్ సాధనాలతో యుద్ధం

### ఈజిప్టు తాత్కాలిక అధ్యక్షుని ప్రకటన

కైరో, అక్టోబరు 13: ఇజ్రేల్‌తో ఈజిప్టు ఎలక్ట్రానిక్ సాధనాల ద్వారా యుద్ధం చేసే అవకాశం వున్నది. ఇందుకు ఈజిప్టు సిద్ధంగా వున్నదని తాత్కాలిక అధ్యక్షుడు అన్వర్‌సాదత్ నిన్న ఇక్కడ చెప్పారు.

తనకు రాజకీయ మద్దతు, ఆయుధ సహాయం కొనసాగిస్తానని రష్యా హామీనం చేసిందని ఆయన తెలిపారు.

తహిరా అధ్యక్ష నివాస భవనంలో ఇంజనీర్ల బృందం నిన్న అన్వర్‌సాదత్‌ను కలుసుకున్నప్పుడు ఆయన పై విషయాలు చెప్పారు.

దేశంలో సాంకేతిక విజ్ఞాన స్థాయిని పెంచడానికి కృషి చేయవలసిందిగా ఆయన ఇంజనీర్లకు ఉద్బోధించారు.

చరిత్రలో ఎలక్ట్రానిక్స్ యుద్ధాన్ని ఇజ్రేలీలు ప్రథమంగా మనపై రుద్దుతున్నారు. దీన్ని ఎదుర్కొనేందుకు మనం సిద్ధం కావాలి అని ఆయన చెప్పారు.

—:o:—

## ఆంధ్రప్రదేశ్ మద్యపాన పరిశ్రమికుల సంఘం

హైదరాబాద్, అక్టోబర్ 13: ఆంధ్రప్రదేశ్ మద్యపాన పరిశ్రమికుల సంఘం సర్వసభ్య సమావేశం హుస్సేన్‌సాగర్ గార్డెన్ వద్ద శ్రీ ఎం.కె. హుస్సేన్ అధ్యక్షతన జరిగింది.

ఈ దిగువ కార్యవర్గం ఎన్నికయింది:

శ్రీ జి. వెంకటస్వామి అధ్యక్షులు, శ్రీ ఎం. కె. హుస్సేన్, శ్రీ నారాయణరావు ఉపాధ్యక్షులు, శ్రీ మొహమ్మద్ అలీ ప్రధాన కార్యదర్శి, శ్రీ మహమ్మద్ షరీఫ్ సెక్రటరీ, శ్రీ కుత్బూద్దీన్ రహీమాన్, శ్రీ బి. సరనయ్య కార్యదర్శులు, శ్రీ జి. హనుమయ్య, శ్రీ సత్తెయ్యలు ఆర్గనైజింగ్ కార్యదర్శులు, శ్రీ కె. మొహియుద్దీన్ కోశాధికారి.

12 మంది కార్యవర్గం సభ్యులుకూడా ఎన్నికయినారు.

ఫ్రాన్సులోని లయన్స్‌లో వస్త్రాలకు సంబంధించిన ప్రసిద్ధ ప్రదర్శనశాల వుంది. అర్పుట ఫ్రాన్సు మొదట కనిపెట్టిన నేతయంత్రం వుంది చిత్రంలో భారత రాయబారి శ్రీ పి. ఎన్. ఫట్కీ ఆ యంత్రాన్ని చూస్తున్నారు.

## ప్రధాని కుమారునికి చిన్న కార్ ప్రాజెక్టు ఏర్పాటు-అనుమతిపత్రం

న్యూఢిల్లీ, అక్టోబర్ 13: ప్రయివేట్ రంగంలో చిన్న కార్ల ప్రాజెక్టును ఏర్పాటు చేయటానికై ప్రధాని శ్రీమతి గాంధి కొడుకు శ్రీ సంజయ్‌గాంధీకి, ముద్రాసుకు చెందిన శ్రీ మదనమోహన్ నరావుకు కేంద్ర పారిశ్రామికాభివృద్ధి శాఖ నిన్న అనుమతి పత్రాలను ఇచ్చినట్లు తెలుస్తున్నది.

వీరు సమర్పించిన సవివరమైన ప్రాజెక్టుల వివేదికలను సాంకేతికాభివృద్ధి డైరెక్టర్ జనరల్ పరిశీలించిన పిమ్మట వీరికి ప్రాజెక్టు లైసెన్సులు యిచ్చే విషయాన్ని కేంద్ర పారిశ్రామికాభివృద్ధి మంత్రిత్వ శాఖ పరిశీలిస్తుంది.

ప్రధాని కుమారుడు శ్రీ గాంధి యిదివరకే దేశీయ పరికరాలతో ఒక చిన్న కారును రూపొందించారు. ఈ కారును యిదివరకే సాంకేతిక శాఖ డైరెక్టరు తనికీ చేశారు.

ఆయన రూపొందించిన ప్రతికం ప్రకారం ప్రారంభ దశలో సంవత్సరానికి 2000 కార్ల ఉత్పత్తికి వీలున్నది. ఈ ఉత్పత్తి శక్తిని క్రమంగా 20000 కారుల వరకు పెంచడానికి వీలున్నది.

వీరిరువురికి లైసెన్సులు మంజూరు చేసినప్పటికీ ప్రభుత్వరంగంలో ఒక చిన్నకారు ప్రాజెక్టును కూడా ఏర్పాటు చేస్తారు. విదేశీ సహకారంతో ప్రభుత్వరంగంలో ప్రాజెక్టును స్థాపించే ప్రతిపాదన గలదు.

శ్రీ రావు సమర్పించిన ప్రతిపాదనలో డ్రాయింగ్ డిజైన్‌కై 1000 అమెరికన్ డాలర్లమేరకు విదేశీమారకం అవసరమనే ప్రతిపాదనపై కేంద్రం నిన్న పంపిన అనుమతి పత్రాలలో ప్రస్తావించనే లేదని తెలుస్తున్నది.

## నిక్సన్ ప్రతిపాదనలు: శ్రీమతి బిన్ తిరస్కృతి

పారిస్, అక్టోబర్ 13: నిక్సన్ శాంతి ప్రతిపాదనలు ప్రపంచ ప్రజల అభిప్రాయాన్ని గందరగోళ పరచడానికి ఉద్దేశించినవని దక్షిణ వియత్నాం తాత్కాలిక విప్లవ ప్రభుత్వ విదేశాంగమంత్రి శ్రీమతి గుయెన్ థి బిన్ లాహ్యూయిన్నెట్ అనే కమ్యూనిస్టు పార్టీ దినపత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో చెప్పారు.

కేవలం ప్రచారం చేసుకోవడం కోసమే నిక్సన్ కొత్త ప్రతిపాదనలు ప్రకటించారని, ఇవి పారిస్ సంభాషణలు పురోగమించడానికిగాని శాంతియుత పరిష్కారం సాధించడానికిగాని తోడ్పడవని అందుకే తాము ఈ ప్రతిపాదనలను నిరాకరిస్తున్నామని ఆమె అన్నారు.

విదేశాల నుంచి అమెరికా సేనల ఉపసంహరణ గురించి ప్రశ్నించగా, ఈ విషయంలో నిక్సన్ వైఖరిలో మార్పు కనిపించలేదని విదేశాంగ మంత్రి అభిప్రాయపడినట్లు శ్రీమతి బిన్ పేర్కొన్నారు.

"సుస్థిర శాంతికి యుద్ధ విరమణ నాందిగా ఉండాలి. అంటే అది అభివృద్ధిపరచ, సముచితమైన రాజకీయ పరిష్కారాన్ని పునాదిగా కలిగి ఉండాలి. వియత్నాం ప్రజల ప్రాథమిక జాతీయ హక్కులకు గ్యారంటీ ఇచ్చేదిగా ఉండాలి. మేము సెప్టెంబరు 17న చేసిన ప్రతిపాదనల సారాంశం ఇదే. 1970 జూన్ 30 నాటికి వియత్నాంలోని అమెరికా సేనలను పూర్తిగా తొలగించాలని కోరాము. వెంటనే మా దళాలు అమెరికా సేనలపై దాడులు విరమిస్తాయి. ఆ వెంటనే యుద్ధ కైదీల విడుదల గురించి చర్చించాలి

ఇండోచైనాపై అంతర్జాతీయ మహాసభను ఏర్పాటు చేయాలన్న నిక్సన్ ప్రతిపాదన గురించి ప్రశ్నించగా ఆమె సమాధానమిస్తూ మహాసభ రూపాన్ని మార్చడంవల్ల వియత్నాం సమస్య పరిష్కారం కాదని, పారిస్ వలసింది అమెరికా ప్రభుత్వ విధానమని చెప్పారు

## శాస్త్రీయ పరిశోధనాలయాల నిర్వహణ పద్ధతులు

### హైదరాబాద్ సదస్సులో సూచనలు

హైదరాబాదు, అక్టోబరు 13: శాస్త్రీయ పరిశోధనాలయాల నిర్వహణ అధికారులను ఎక్కువ సంఖ్యలో ఏర్పాటు చేయటం జరుగరాదని మొన్న ఇక్కడ ప్రారంభం అయిన శాస్త్రీయ పరిశోధనాలయాల నిర్వహణను గూర్చి సదస్సులో ఏకాభిప్రాయం వ్యక్తం అయింది.

పరిశోధనాలయానికి (రీసర్చ్ లేబొరేటరీ) సాధ్యం అయినంత ఎక్కువగా స్వయం ప్రతిపత్తి ఖ్యాలనీ, కేటాయించిన బడ్జెట్ పరిమితికి లోబడి పనిచేసే స్వేచ్ఛ, లేబరేటరీలకు ఉండాలనీ, సూచనలు చేయబడినవి.

పరిశ్రమలు, తదితర వినియోగ సంస్థలకు సంబంధించిన ప్రతినిధులతో సెమినార్లు ఏర్పాటుచేయటం ప్రయోజనకరంగా ఉండగలదని సదస్సులో పాల్గొన్న శాస్త్రజ్ఞులు, తదితరులు అభిప్రాయం వెలిబుచ్చారు.

డైరెక్టర్‌లను రొటేషను పద్ధతిలో నియమించటం యుక్తంగా ఉంటుందని సదస్సు అభిప్రాయం వ్యక్తం చేసింది.

సదస్సు మొదటి రోజు నిర్ణయాలను, తీర్మానాలను నిన్న సాయంకాలం పత్రికలకు విడుదల చేశారు.

డైరెక్టర్‌ల కమిటీ ఒకటి ఏర్పాటు చేసి దానికి చెయిర్మెన్‌ను నియమించవచ్చునని మరొక సూచన జరిగింది.

అత్యధిక వేతనపు స్కేలు ఒకే వ్యక్తికి పరిమితం కానక్కరలేదనీ, అత్యున్నత నైపుణ్యగల శాస్త్రజ్ఞులను ప్రతి లేబరేటరీలోను చేర్చుకొని, ఉన్నత స్థాయి జీతాల స్కేలును అనేకమంది వ్యక్తులకు ఇవ్వవచ్చునని, సదస్సులో అభిప్రాయం ప్రకటించబడింది

పరిశోధనా ఫలితాలను అవి ఉపయోగించవలసిన సంస్థలు, శాఖలు (డిపార్టుమెంట్) వినియోగించకపోవటంతో చాలామంది శాస్త్రజ్ఞులు నిరుత్సాహం చెందారని పేర్కొనబడింది. ప్రభుత్వం, పరిశోధనా ఫలితాలను ఉపయోగించుకోవాలనే ఉద్దేశ్యంతో ఏర్పాటు అయిన లేబరేటరీల పరిశోధన ఫలితాలను కూడా ప్రభుత్వ శాఖల వినియోగించుకొనని సందర్భాలు అనేకం పేర్కొనబడినై.

వ్యవసాయ పరిశోధనా ఫలితాలు మాత్రం వినియోగించుకొనటం జరుగుతున్నది.

ప్రతి లేబరేటరీలోను ప్రణాళిక, మదింపు విభాగం ఉండాలనే అభిప్రాయం వ్యక్తం చేయబడింది.

శాస్త్రజ్ఞులలో సృజనాత్మక శక్తిని పరిరక్షించేందుకు వారి వ్యక్తిగత అనుకూలతకు అనుగుణమైన పరిశోధన జరిపే విమిత్తం కొంత వ్యవధి యివ్వాలని, ఆ సమయంలో వారు స్వేచ్ఛగా వారి పరిశోధన జరుపుకోనివ్వాలనీ సూచించబడింది. అయితే ఒక లక్ష్య సాధనకు ప్రాధాన్యం ఇవ్వబడిన సంస్థలో అటువంటి స్వేచ్ఛా సమయం 15 నుంచి 20 శాతానికి మించరాదని పేర్కొనబడింది.

సదస్సులో పాల్గొనిన వారిలో, అయిదు ప్రధాన పరిశోధక సంస్థల ప్రముఖ శాస్త్రజ్ఞులు ఉన్నారు. అణుశాస్త్ర పరిశోధనాలయాలు, రక్షణ పరిశోధనాలయాలు, వ్యవసాయ పరిశోధనా సంస్థలు, సి. ఎస్.ఐ.ఆర్. లకు చెందిన శాస్త్రజ్ఞులు ప్రభుత్వ, ప్రయివేటు రంగాల పరిశ్రమల సంస్థల అధికారులు కొందరు పాల్గొన్నారు.

## అంతర్ రాష్ట్ర సరిహద్దులో రు3.50 లక్షల అస్తుల స్వాధీనం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబరు 13: అనంతపురం, నెల్లూరు జిల్లాలలో అంతర్ రాష్ట్ర సరిహద్దులవద్ద జరిపిన తీవ్రమైన దాడులలో నాలుగు లారీలను తరిమికొట్టి అటకాయించడం, 50 మంది అక్రమ రవాణాదారులను అరెస్టు చేయడం, మూడున్నర లక్షల రూపాయల విలువైన అస్తులను స్వాధీనపర్చుకొనడం జరిగిందని సిఐడి విభాగం పోలీసు సూపరింటెండెంటు శ్రీ గురునాథరావు తెలియజేశారు.

శనివారంనాడు 180 క్వింటాల్స్ బి. టి. బియ్యాన్ని తీసుకుపోతున్న రెండు లారీలను వాటికి ముందుగా పైలటుగా పోతున్న కారును అనంతపురం జిల్లా చింతకుంటవద్ద సిఐడి అధికారులు అటకాయించి స్వాధీనపరుచుకున్నారు. గుంతకల్లుకు చెందిన ఈ అస్తుల యజమాని సహా 13 మంది అక్రమ రవాణాదారులను అరెస్టు చేసి వారిని, పారిపోయిన ఒక నిందితుని ఆస్తితో సహా అన్ని అస్తులను కోర్టుకు పంపడం జరిగింది.

150 బస్తాల ముతకబియ్యాన్ని తీసుకుపోతున్న లారీని నెల్లూరుజిల్లాలో ఆంధ్ర మద్రాసు సరిహద్దులోని తడవద్ద అటకాయించి స్వాధీనపర్చుకొనడం జరిగింది. మద్రాసుకు చెందిన ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేయడం జరిగింది. అస్తులను, నిందితులను కోర్టుకు పంపారు.

అనంతపురం జిల్లాలో ఆంధ్ర, నెల్లూరు సరిహద్దులో జరిగిన మరొక దాడిలో 85 బస్తాల ధాన్యాన్ని తీసుకొని పోతున్న లారీ అటకాయించబడింది. ఆస్తి యజమానితో సహా ఆరుగురు అక్రమ రవాణాదారులను అరెస్టు చేసి ఆస్తితో సహా కళ్యాణదుర్గంలోని కోర్టుకు పంపడం జరిగింది.

అనంతపురం జిల్లా మారెళ్ళపల్లివద్ద 159 క్వింటాల్స్ బి. టి. బియ్యాన్ని, 18 బస్తాల ధాన్యాన్ని తీసుకొని పోతున్న 35 ఎడ్లబండ్లను అటకాయించి స్వాధీనపర్చుకోవడం జరిగింది. అధికారులు కేసు నమోదు చేసి జప్తు చేస్తున్నారు.

ఒక లారీని, అందులోవున్న 61 బస్తాల బి.టి. బియ్యాన్ని ప్రభుత్వ పరంచేస్తూ, కదిరి మేజిస్ట్రేటు ఉత్తర్వు చేశారని, యిద్దరు నిందితులకు మూడేసినెలలు కైదుశిక్ష, అయిదేసి వందల రూపాయల జరిమానా విధించారని, శ్రీ గురునాథరావు చెప్పారు. ఈ కేసును సిఐడి అధికారులు యిదివరలో నమోదు చేసివున్నారు.

# త్వరలో అమెరికా, రష్యా శిఖరాగసభజరిగేఅవకాశంలేదు

## నిక్సన్ ప్రకటన: ఇండో చైనాలో శాంతికి రష్యా సహకరిస్తుందని ఆశాభావం

వాషింగ్టన్, అక్టోబరు 13: సోవియట్ ప్రధాని శ్రీ అలెక్సీ కోసిగిన్‌తో త్వరలో శిఖరాగ్రసభ జరిపే అవకాశం లేదని, అమెరికా అధ్యక్షుడు శ్రీ నిక్సన్ స్పష్టం చేశారు. అయితే ఇండోచైనాలోను, పశ్చిమాసియాలోను శాంతిసాధనకు జరిగే కృషిలో రష్యా సహకరించగలదన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు.

శ్రీ నిక్సన్, శ్రీ కోసిగిన్ ప్రస్తుతం సమావేశం కావడంలో అర్థం లేదని, అమెరికా విదేశాంగమంత్రి శ్రీ విలియం రోజర్స్ పేర్కొన్నారు. పశ్చిమాసియా విషయంలో సోవియట్‌యూనియన్ ఉద్దేశ్యంను తెలుసుకొనడానికి ఇండోచైనాలో శాంతికి అమెరికా ప్రతిపాదించిన ప్రణాళికను అందరికీ తెలియజెప్పడానికి ఆయన ఈ వారంలో ఐక్యరాజ్య సమితికి వెడుతున్నారు.

వాషింగ్టన్, మాస్కోల మధ్య ప్రస్తుతంగల విభేదాలు పరిష్కరించడానికి శిఖరాగ్రసభతో దృఢగందాలని సెనెటర్ గోష్టిలో ఆయనను అడగ్గా, అలాంటి సమావేశం యిప్పుడు జరగతగునని తాము అనుకోవడం లేదని శ్రీ రోజర్స్ సమాధానమిచ్చారు.

సోవియట్ విదేశాంగమంత్రి శ్రీ అండ్రి గ్రోమికోను రానున్న కొద్ది రోజుల్లో న్యూయార్క్‌లో కలుసుకున్నప్పుడు సోవియట్—అమెరికా విభేదాలను సమయిండానికి శ్రీ రోజర్స్ ప్రయత్నిస్తారు.

వాషింగ్టన్, మాస్కోల మధ్య పెరుగుతూన్న వాగ్యుద్ధాన్ని అంగీకరించడానికి ఆయన నిన్న తన సెనెటర్స్ గోష్ఠిలో ప్రయత్నించారు.

పశ్చిమాసియాలో పరుగెడుతున్న ఉల్లంఘనల గురించి ఆయన ఆరోపణలతో పాటు యుద్ధయోధులు స్వతంత్రంగా నిందారోపణలు అమెరికా పురిగొల్పుతున్నదని, టాస్ ఇదివరకే ఆరోపించివున్నది.

పరుగెడుతున్న ఉల్లంఘనల విషయంలో సోవియట్‌యూనియన్ రాయబారిని పిలిపించి ప్రస్తావించినట్లు, యీ విషయాన్ని బహిరంగంగా వారు లాభకొనాలన్న ఉద్దేశ్యం అమెరికాకు లేదని శ్రీ రోజర్స్ అన్నారు.

—:o:—

## కొత్త 10 రూపాయల నాణాలు

### అక్టోబర్ 16 న విడుదల

న్యూఢిల్లీ, అక్టోబర్ 13— ప్రపంచ ఆహార వ్యవసాయ సంస్థ వార్షికోత్సవం సందర్భంగా భారత ప్రభుత్వం అక్టోబర్ 16వ తేది రూపాయలు, 20 పైసలు విలువ గలిగిన ప్రత్యేక నాణాలను విడుదల చేస్తోంది.

కొత్త పది రూపాయల నాణాన్ని 80 శాతం రెండి 20 శాతం రాగి మిశ్రమంతో, 20 పైసల నాణాన్ని అల్యూమినియం, కంచు మిశ్రమంతోను తయారు చేశారు.


ఆర్జించండి

5%

పన్నులేని వడ్డీని

7-సంవత్సరాల జాతీయ పొదుపు

సర్టిఫికెట్లు (2 మరియు 3 ఇస్యూలు)

పెట్టుబడికి అత్యుత్తమమైనవి, ఇందులో పన్ను లేని వడ్డీ 5% లభిస్తుంది. కాని మీరు అధిక ఆదాయపు శరగతికి చెందిన వారైతే (క్రింద చూపించిన ప్రకారం), మీకు ప్రాప్తించే వడ్డీ రేటు...

| మీ ఆదాయము | మీకు లభించేది |
|---|---|
| రూ. 20,000 | 6.37% |
| రూ. 30,000 | 7.99% |
| రూ. 40,000 | 9.39% |
| రూ. 50,000 | 14.71% |

వివరాలకై, మీ పోస్టు ఆఫీసును దర్శించండి.

జాతీయ పొదుపు మొత్తాల వ్యవస్థ

తకూర 70/365



ఇదిగో ఒక నిరపాయమైన తలనొప్పి బిళ్ల!



అవేదన్®

ఆశ్చర్యకరమైన ఎపెక్‌గలది

(ఎన్-అసిటిల్-పి-అమినోఫెనాల్)

తలనొప్పి బిళ్లను వేసుకొనుటకు భయపడి మీరు ఎన్ని సార్లు తలనొప్పిని ఎక్కువ సేపు అనుభవించేరు?

అవేదన్ మీ తలనొప్పికి నిరపాయమైనది. ఎందుకంటె, దానిలో ఆశ్చర్యకరమైన ఎపెక్ ఉంది. అవేదన్‌లో చికాకైన చెడు పరిణామాలు కలుగవు. దానితో ఉపశమనము కలుగుతుంది—త్వరగా మరియు నిశ్చయముగా.

కనుక తలనొప్పిని పోగొట్టుకోండి—నిరపాయముగా. జలుబు, ఫ్లూ, యితర నొప్పులు కూడ దీనితో పోతాయి. ఎపెక్‌గల అవేదన్‌ను వాడండి.

2 బిళ్లలు: 15 పైసలు.

ఆశ్చర్యకరమైన ఎపెక్‌గల అవేదన్ తలనొప్పి, జలుబు ఫ్లూలకు నిరపాయమైన, నిశ్చయమైన ఉపశమనమును కలిగిస్తుంది.



SQUIBB SARABHAI CHEMICALS

® స్క్విబ్ & సన్స్ ఇన్‌కార్పొరేటెడ్ వారి రిజిస్టర్డ్ ట్రేడ్ మార్కులకు రిజిస్టరు.
దీని పైన్సు ఉపయోగదారుల కరంలండ్ ప్రైవేట్ లిమిటెడ్.

Sidgl HPMA-37/70 Tel



విశిష్టతను కోరువారందరూ

పిరమిడ్

పోర్టులాండ్ సిమెంటునే

ఎన్నుకొనుటకు మూడు ముఖ్యకారణాలు

త్వరితంగా అతి బలిష్టతతోపాటు అత్యధిక శాశ్వత దృఢత్వం:
పిరమిడ్ పోర్టులాండ్ సిమెంటు ఎక్కువ దృఢత్వము కలిగిన సిమెంటు. అందువలన నాల పొదుపైనది. I.S.I (ప్రమాణము)వారు నిర్దేశించిన మూడు మరియు ఏడు రోజుల కనీసపు ఒత్తిడి శక్తికి రెండు రెట్లు అధిక శక్తిని కలిగి యుండుటవలన, తక్కువ సిమెంటు వాడడంతో మీ నిర్మాణ వ్యయమును తగ్గించుకొని ఎక్కువ ప్రయోజనం పొందండి!

శీఘ్రకాలంలో చట్రముల (షట్టరింగుల) విడుదల
పిరమిడ్ సిమెంటుతో అతి శీఘ్రకాలంలో అత్యంత దృఢత్వమును పొందుటవలన చట్రములను (షట్టరింగులను) తొందరగా విడుదల చేయవచ్చును. తద్వారా నిర్మాణ కాలవ్యవధి ఎంతో తగ్గుతుంది. ఫ్రీకాస్ట్ కాంక్రీటు పనులకు పిరమిడ్ సిమెంటు అదర్శప్రాయమైనది.

సాటిలేని నాణ్యత
మెగ్నీషియం అతి తక్కువగా వుంతరం. తయారీలో రసాయనిక నియంత్రణ, కిల్న్‌లలో బాగా కాల్చబడరంవల్ల పిరమిడ్ సిమెంటుకు విశిష్టమైన నాణ్యత చేకూరుచున్నది.
పిరమిడ్ సిమెంటు వాడితే మీ నిర్మాణములు దీటలు, పగుళ్లు లేకుండా అందంగా వుంటాయి.

PC-5809 B




ఎల్లప్పుడూ పిరమిడ్ సిమెంటునే వాడండి!

అంతర్నిర్మితమైన దృఢత్వమునకు, పొదుపుకు పిరమిడ్ పెట్టినది పేరు

తయారుచేయువారు:
పాణ్యం సిమెంట్స్ & మినరల్ ఇండస్ట్రీస్ లిమిటెడ్,
సిమెంటునగరు P.O. బుగ్గాని పల్లి R.S.
కర్నూలు జిల్లా. (A.P.)

ఉచిత సాంకేతిక సలహాలకు:
సిమెంట్ సర్వీస్ బ్యూరో
"ది గ్రోవ్", లేనాంపేట
మద్రాస్-18 కి వ్రాయండి.

సండక్కి మీ మామగారు ఏమిచ్చారు ?....

శ్రీదేవి సినిమాకి రెండు టిక్కెట్లు కొని యిచ్చారు !..... సినిమా బ్రహ్మాండంగా వుందిలే !!....

# అమెరికాతో చర్చలకు ఈజిప్టు సంసిద్ధత

## —సాదత్ ప్రకటన

కైరో, అక్టోబరు 13: అమెరికాతో చిత్తశుద్ధితో చర్చలు జరుపడానికి తాము సిద్ధమేనని, అయితే ఒత్తిడి తెచ్చే ఎత్తుగడలకు తాము లొంగిపోమని ఐక్య అరబ్ రిపబ్లిక్ తాత్కాలిక అధ్యక్షుడు అన్వర్ సాదత్ నిన్న ఇక్కడ చెప్పారు.

అరబ్బులపై ఏదో విధంగా ఒత్తిడి తేవాలని, అమెరికా, ఇజ్రేల్, తదితర శత్రువర్గాలు ప్రయత్నిస్తున్నవని, ఇందుకు తాము సహించబోమని సాదత్ అన్నారు.

"మేము శాంతిని కోరుతున్నాము. అయితే దురాక్రమణ కొనసాగే పరిస్థితిని అంగీకరించం. అలాంటి స్థితిలో శాంతికి ఆస్కారం లేదు. అమెరికా విజ్ఞత చూపగలదని ఆశిస్తున్నాను అని ఆయన చెప్పారు.

### లాడ్మీర్ ప్రకటన

టెల్‌అవీవ్, అక్టోబరు 13: ఇజ్రేల్ ఈజిప్టుల మధ్య మరొకసారి జరిగే యుద్ధానికి ఇజ్రేలీలు సన్నద్ధం కావాలని ప్రధాని శ్రీమతి గోల్డామీర్ నిన్న సోషలిస్టు పార్టీ కేంద్ర కమిటీ సమావేశంలో మాట్లాడుతూ చెప్పారు.

కాల్పుల విరమణ గడువు పొడిగింపు సమస్యపై రైరో నాయకుల ప్రకటనలు పరస్పర విరుద్ధంగా ఉంటున్నవని ఆమె అన్నారు.

ఈజిప్టు, ఇజ్రేల్‌ల మధ్య కాల్పుల విరమణ గడువు నవంబరు ఏడవ తేదీతో ముగుస్తుంది.

### జోర్డాన్‌కు అమెరికా ఆయుధాలు

అమ్మాన్: గత మాసంలో పాలస్తీనా గెరిల్లాలతో జరిగిన పోరాటంలో తాము నష్టపడిన ఆయుధ సామగ్రిని భర్తీ చేయవలసిందిగా జోర్డాన్ ప్రభుత్వం అమెరికాకు విజ్ఞప్తిచేసింది.

ఈ విషయాన్ని జోర్డాన్ ప్రధాని అహ్మద్ టోకాన్ మొన్నరాత్రి ఒక ప్రకటనలో తెలియజేశారు.

తాము కోరినవిధంగా అమెరికా నుంచి ఆయుధాలు అప్పుడే జోర్డాన్‌కు చేరుతున్నవని ఆయన చెప్పారు

# రష్యాతో భారత్ సాన్నిహిత్యం

## శ్రీ పార్థసారథి విమర్శ

సేలం, అక్టోబరు 13: భారతదేశం, రష్యాలో మరింత సన్నిహితంగా మెలగుతున్న కారణంగానే పాకిస్తాన్‌కు అమెరికా ఆయుధాలు ఇతోధికంగా సరఫరా చేస్తున్నదని పార్లమెంటు సభ్యుడు శ్రీ పార్థసారథి (సంస్థా కాంగ్రెసు) ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

భారత సర్వసైన్యాధిపతి, ఇటీవల రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి రష్యాలో పర్యటనలు జరిపారని, ఈ ప్రాంతంలో బలాబలాల పరిస్థితిని సమంగా నిర్వహించాలన్న ప్రయత్నంలో భాగంగా పాకిస్తాన్‌కు అమెరికా ఆయుధాలు సరఫరా చేస్తున్నదని ఆయన అన్నారు.

అమెరికా పాక్‌కు ఆయుధాలు సరఫరా చేస్తే భారత్, పాకిస్తాన్‌ల మధ్య సంబంధాలు మరింత అధ్వాన్నం కాగలవని, పైగా భారత్ పశ్చిమ దేశాల పట్ల సమర్థన ధోరణి చూపకపోవడంవల్ల ఆ దేశాలకు మరింత దూరమైపోతున్నదని ఆయన అన్నారు.

సోవియట్ ఆయుధాలు భారత్ రక్షణకు చాలునా అని, షరతులు లేకుండా సోవియట్ ఆయుధాలు మనకు లభిస్తాయా అని శ్రీ పార్థసారథి ప్రశ్నించారు.

మన విదేశ, రక్షణ విధానాలను ఉచిత రీతిని నలుచుకొనడంలో ప్రభుత్వం విఫలమైనదని, దీన్నిబట్టి మన విదేశ విధానం ఏ వైపుకు పోతున్నదో అర్థం కావడం లేదని, ఈ వైఫల్యాలవల్ల దేశ స్వాతంత్ర్యం ప్రమాదంలో పడితే కేంద్ర ప్రభుత్వం బాధ్యతనుంచి తప్పించుకోజాలదని ఆయన హెచ్చరించారు.

### నిడదవోలు సర్వపాలక సంఘ కార్యవర్గం

నిడదవోలు, అక్టోబరు 13: నిడదవోలు మునిసిపల్ కౌన్సిల్ కార్యవర్గం సభ్యులుగా యీ దిగువ కౌన్సిలర్లు వీక్షీవంగా ఎన్నికయినారు.

శ్రీ ఎన్. ఎల్. ఎన్. రాజయోగి, శ్రీ ఈర్ల పాటి వెంకన్న, శ్రీ భగవతి రాజు వెంకట్రాజు

# రైల్వేల నిర్వహణతో పొదుపు సాధన

## తన పథకానికి హెచ్చు ప్రాముఖ్యం: రైల్వేలకు శ్రీ నందా ఉత్తర్వు

న్యూఢిల్లీ, అక్టోబరు 13: రైల్వేల ఆదాయంతో ఈ ఏడాది 70 కోట్ల రూపాయల లోటు వచ్చే అవకాశం వున్నదికాబట్టి రైల్వే పరిపాలనను మెరుగు పరచడానికి, వ్యయాన్ని తగ్గించడానికి తాను ఇదివరలో సూచించిన 11 అంశాల కార్యక్రమం అమలుకు అత్యధిక ప్రాధాన్యం ఇవ్వవలసిందిగా రైల్వేశాఖ మంత్రి శ్రీ జి. ఎల్. నందా ఉత్తర్వు చేశారు. ఈ ఏడు 70 కోట రూపాయల లోటు వస్తుందని ఇదివరకే అనుకొన్నారు.

శ్రీ నందా ఇక్కడ ఒక ఇంటర్వ్యూలో మాటాడుతూకొద్దిమాసాల క్రితం ప్రవేశపెట్టబడిన 11 అంశాల కార్యక్రమం కొన్ని ఇబ్బందులవల్ల సాఫీగా అమలు జరగక పొయినప్పటికీ, నాటి సాధ్యాసాధ్యాలనుగుర్తించడం జరుగుతోందని,దీనివల్ల చాలామంచిఫలితాలు వస్తున్నాయని అన్నారు.

బొగ్గు వినియోగంలో పొదుపును సాధించడానికి ఒకటి నుంచి జరుగుతున్న కృషి వల్ల కొంత సొమ్ము ఆదా కాగలదని ఆయనఅన్నారు.

11 అంశాల కార్యక్రమం క్రింద రైల్వే వ్యవస్థలో కొత్త విషయాన్ని ప్రవేశపెట్టడం జరిగిందని, ఆకస్మిక తనిఖీలు ఇందులో భాగంగా వున్నదని, దీనివల్ల కొత్త వాతావరణం ఏర్పడుతోందని ఆయన చెప్పారు.

రైల్వేలో కొందరు అధికారులు తమ విధులను నిర్వర్తించడంలేదని, ఇప్పుడు ఈ పరిస్థితి మారిందని, ఆకస్మిక తనిఖీల అవసరం తీరిందని, ఈ తనిఖీలను ఎక్కడ ఎప్పుడు జరపాలన్న సంగతిని స్పష్టంగా నిర్వచించామని ఆయన వివరించారు.

ఆకస్మిక తనిఖీలవల్ల, పరిస్థితిలో ఖచ్చితమయిన మెరుగుదల వుంటుందని శ్రీ నందా భావిస్తున్నారు.

ఈ తనిఖీలకోసం అదనపు సూపర్‌వైజరీ సిబ్బందిని ఎవర్నీ నియమించ లేదని, మీ ఉద్యోగ ధర్మాలను, మీ సూపర్వయిజరీ విధులను బాగా నిర్వర్తించండి అని కొందర్ని కోరడం జరిగిందని, దీనివల్ల మంచి ఫలితం చేకూరినదని ఆయన చెప్పారు.

ప్రయాణికుల రైళ్ళనడక గురించి,ప్రయాణికుల వసతి గురించి శ్రీ నందా మాట్లాడుతూ ఏ రైలయినా ఒక స్టేషన్ నుంచి బయల్దేరి వెళ్లేముందు, ఆ రైలులో దీపాలు, పంకాలు మొదలైనవి పనిచేసే స్థితినిగురించి పరిశీలించి, ఏవైనా లోపాలు వుంటే నివారించే బాధ్యతలను అధికారులు నిర్వర్తించవలసి వున్నదని ఆయన అన్నారు.

రాగితీగెలు, దీపాలు, వ్యాగన్ల నుంచి విలువయిన సరకులు మొదలయినవాటి దొంగతనం రైల్వేలను ఎదుర్కొంటున్న పెద్ద సమస్య అని ఆయన చెప్పారు. ఈ దొంగతనాలను నిరోధించడానికి తాను ఇప్పుడు కొన్ని అనధికార సంస్థల సంఘ సేవకుల సహాయాన్ని పొందుతున్నానన్నారు.

ముఖ్యమయిన స్టేషన్‌లలో ఏలాంటి సీళ్ళు లేకుండా, ఏ గూడ్సు రైలుకు అనుబంధం

# చంద్రునిపై దిగడానికి ఉపకరించే కంప్యూటరు

## —భారత్‌లో త్వరలో తయారీ

న్యూఢిల్లీ, అక్టోబరు 13: చంద్రతలంపై మానవుని అవతరణకు ఉపయోగించే కంప్యూటర్లు భారత దేశంలో త్వరలో తయారు కావచ్చు. ఈ కంప్యూటర్ పేరు సిస్టమ్ 360 ప్రపంచంలోని అధునాతన కంప్యూటర్లలో ఇది ఒకటి. ప్రస్తుతం అమెరికా, పశ్చిమ జర్మనీ, ఫ్రాన్సు, బ్రిటన్, జపాన్‌వంటి తొమ్మిది సంపన్న దేశాలలో ఉన్న 17 కర్మాగారాలలో దీనిని తయారు చేస్తున్నారు.

ఇ. బి. ఎం. సంస్థ తమ బొంబాయి కర్మాగారంలో సిస్టమ్ 360. కంప్యూటర్ల తయారీకి భారత ప్రభుత్వానికి తమ సంసిద్ధతను తెలియ జేసింది.

బొంబాయిలోని యీ కర్మాగారంలో 1966 నుంచి 1401 రకం కంప్యూటర్లు తయారు అవుతున్నాయి. ఈ సంస్థ చేసిన ప్రతిపాదనను ప్రభుత్వం పరిశీలిస్తోంది.

ప్రపంచంలోని పలు దేశాలలో సిస్టమ్ 360 రకం కంప్యూటర్లు 30 వేలకు పైగా పని చేస్తున్నాయి. ఇప్పుడు వీటిలో అధిక భాగం అమెరికాలో ఉన్నాయి.

ఈ కంప్యూటరు చెప్పు చేస్తుంది. ప్రింట్ చేస్తుంది. పోటోలు తీస్తుంది. అసంఖ్యాకమైన జటిల సమస్యలకు చెలిపోన్‌లో పరిష్కారం తెలియజేస్తుంది.

భారత ఎలక్ట్రానిక్స్ కార్పొరేషన్ ద్వారా ప్రభుత్వరంగంలో కంప్యూటర్ల తయారీకి గల అవకాశాలను గురించి కూడా కేంద్ర ప్రభుత్వం పరిశీలిస్తోంది.

### నిక్సన్ 'మోసపు' ప్రకటన

#### సేనల ఉపసంహరణపై హనోయ్ వాఖ్య

పారిస్, అక్టోబరు 13 వచ్చేనెలలో అమెరికా సెనెట్‌కు ఎన్నికలు జరుగుతున్నవని, అందుచేత అమెరికా ప్రజలను మరొకసారి మోసపుచ్చే ప్రయత్నంలో భాగంగా వియత్నామ్ నుంచి మరి 40 వేలమంది అమెరికా సైనికులను ఉపసంహరిస్తున్నట్లు నిక్సన్ ప్రకటించారని పారిస్‌లోని హనోయ్, వియత్కాంగ్ ప్రతినిధులు వ్యాఖ్యానించారు.

గత వారంలో అమెరికా అధ్యక్షుడు నిక్సన్ శాంతి పథకాన్ని ప్రకటించి అమెరికన్లను మోసం చేయడానికి ప్రయత్నించారు. ఈ ప్రకటనకూడా అటువంటిదే అని హనోయ్ ప్రతినిధి ఒకరు విమర్శించారు.

సైగాన్ ప్రభుత్వదళాలను విస్తృతపరచి, ఆధునికంచేసే కార్యక్రమాన్ని అమలు పరచడానికి అధిక సంఖ్యలో అమెరికా దళాలు అవసరమని వాటిని నిక్సన్ వియత్నామ్‌లో వుంచడం ఖాయమని ఈ ప్రతినిధి అన్నారు.





బి.శేషగిరిరావు & సన్సు (ప్రైవ్)
ప్రకాశంరోడ్ : విజయవాడ-2
గ్రామం: TAMERBENZ
ఫోన్స్ 6025 & 4571




ప్రఖ్యాతిగాంచిన
కౌరూస్
కంపెనీవారిచేతయారు చేయబడిన
బ్రాందీ,విస్కీ,జిన్ రమ్‌లకు
"సన్‌లాగరు"బీరునకు
హోల్‌సేల్&రిటైల్ డీలర్లుగా మేమునియమింపబడినామని తెలియజేయుచున్నాము.

| విస్కీ | బ్రాందీ | రమ్ | జిన్ |
|---|---|---|---|
| గోల్డ్‌రిబాండ్. డిప్లమాట్(FINEST). ఇంపీరియల్. | కౌరూస్(FINE). గోల్డెన్‌స్టేప్. | XXX5YEAROLD. రోసాXXXFMW. కిసాన్‌XXX XXXట్రెగర్. | బూత్స్ H.D. బ్లూరిబాండ్. కౌరూస్‌డ్రైజిన్. |

మరియు రెడ్‌జార్క్ వోడ్కా—సన్‌లాగర్ బీరు
మరియు ఇతర రకముల బ్రాందీ,బీరు వగైరాలు కూడా అమ్మబడును.
వెంటనే మమ్మలను సంప్రదించండి
NVKR

మీరు విశ్వసించ తగినది
స్టైన్స్‌టైర్

స్టైన్‌టైర్ యావిశిష్టత. యీ ట్రేడ్‌కు మార్గదర్శి






Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao at the Andhra Patrika Press, Gandhinagar Vijayawada-3
Editor: S. Sambhu Prasad. Phone: Vijayawada 5667 & 5226